విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TEL TEL 12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల గురువారం 17 మే 2025 పేజీలు : 7 వెల : 2.00

## తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశంలో సంచలన నిర్ణయాలు



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నీటి పంపకాలు, ప్రాజెక్టులకు సంబంధించి ఢిల్లీ వేదికగా జరిగిన కీలక సమావేశం ముగిసింది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు.తెలుగు రాష్ట్రాల నీటిపారుదల శాఖ మంత్రులు ఉత్తమ్, నిమ్మల రామానాయుడు, ఏపీ, తెలంగాణ సీఎస్‌లు, నీటిపారుదల శాఖ కార్యదర్శులు హాజరయ్యారు. రెండు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాలకు సంబంధించి ఢిల్లీ జరిగిన ఈ సమావేశం తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర ఉత్కంఠ రేపింది. రెండు రాష్ట్రాల మధ్య నీటి వివాదాల ఎజెండాగా ఈ సమావేశం జరిగింది. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును సింగిల్ పాయింట్ ఎజెండాగా ఏపీ ప్రతిపాదించింది. 13 అంశాలను ఎజెండాలో ప్రతిపాదించిన తెలంగాణ ప్రభుత్వం .. పాలమూరు- రంగారెడ్డి, డిండి, సమ్మక్క సాగర్, ప్రాణహిత చేవెళ్ల సహా.. కీలక ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని ప్రతిపాదనల్లో పేర్కొంది. దాదాపు గంటన్నరపాటు ఈ సమావేశం జరిగింది.కమిటీ వేయాలని నిర్ణయించాం.. గోదావరి, కృష్ణా నదీ జలాలపై మంచి వాతావరణంలో చర్చలు జరిగాయని. ఇచ్చిపుచ్చుకునేవిధంగా ఆహ్లాదకరంగా చర్చలు జరిగాయని నిమ్మల రామానాయుడు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం కమిటీ వేస్తామని కేంద్రం తెలిపిందన్నారు. శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు. కృష్ణా నది బోర్డు అమరావతిలో ఉండేలా నిర్ణయం తీసుకున్నామని.. గోదావరి బోర్డు తెలంగాణలో ఉండేలా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. సోమవారం(జులై 21) లోగా కమిటీ వేస్తారని.. పోలవరం-బనకచర్లపై టెక్నికల్, అడ్మినిస్ట్రేషన్ సభ్యులతో కమిటీ వేయాలని నిర్ణయించామన్నారు. రెండు రాష్ట్రాలకు న్యాయం జరిగేలా నిర్ణయం తీసుకున్నాం.. రెండు రాష్ట్రాలు అయినా ప్రజలు ఒక్కటే అందరికీ న్యాయం జరగాలని నిమ్మల పేర్కొన్నారు.

## రష్యాతో వ్యాపారం చేస్తే ఆ దేశాలపై 100శాతం పన్ను



రష్యాను ఆర్థికంగా దెబ్బతీసేలా అమెరికా ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా రష్యాతో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తున్న దేశాలపై సుంకాలు విధిస్తామని వార్నింగ్ ఇస్తోంది.మాస్కోతో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తే 100 శాతం పన్ను విధిస్తామని భారత్‌తో సహా చైనా, బ్రెజిల్ దేశాలను నాటో హెచ్చరించింది. నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టె అమెరికా సెనెటర్లతో భేటీ అయ్యారు. ఆ తర్వాత ఆయన మాట్లాడుతూ.. చైనా, భారత, బ్రెజిల్.. ఎవరైనా రష్యాతో వ్యాపారం చేస్తూ.. వారి నుంచి చమురు, గ్యాస్ కొనుగోలు చేస్తే తీవ్రంగా పరిగణిస్తామని చెప్పారు. ఆయా దేశాలపై 100 శాతం పన్ను విధిస్తామన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ శాంతి చర్చలకు రాకపోతే పరిస్థితి తీవ్రంగా ఉంటుంని హెచ్చరించారు. పుతిన్ శాంతి చర్చలకు రాకపోతే ఇతర దేశాలు తీవ్ర నష్టపోవాల్సి ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఉక్రెయిన్‌కు ఎయిర్‌డిఫెన్స్‌లతో పాటు భారీగా క్షిపణులు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. రష్యాపై ట్రంప్ తీసుకుంటున్న చర్యలను యూఎస్ రిపబ్లికన్ సెనెటర్ థామ్ టిల్లిస్ ప్రశంసించారు. కానీ, 50 రోజల వరకు సమయం ఇవ్వడం సరికాదని అభిప్రాయపడ్డారు. ఈ సమయంలో పుతిన్ యుద్ధంలో గెలవడానికి ప్రయత్నించే అవకాశాలు ఉన్నాయని.. మరింత భూభాగాన్ని కాజేసి ఆ తర్వాత శాంతి చర్చలకు వస్తారని అన్నారు. రష్యాను ఆర్థికంగా దెబ్బతీసేలా అమెరికా ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా రష్యాతో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తున్న దేశాలపై సుంకాలు విధిస్తామని వార్నింగ్ ఇస్తోంది. మాస్కోతో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తే 100 శాతం పన్ను విధిస్తామని భారత్‌తో సహా చైనా, బ్రెజిల్ దేశాలను నాటో హెచ్చరించింది. నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టె అమెరికా సెనెటర్లతో భేటీ అయ్యారు. ఆ తర్వాత ఆయన మాట్లాడుతూ.. చైనా, భారత, బ్రెజిల్.. ఎవరైనా రష్యాతో వ్యాపారం చేస్తూ.. వారి నుంచి చమురు, గ్యాస్ కొనుగోలు చేస్తే తీవ్రంగా పరిగణిస్తామని చెప్పారు. ఆయా దేశాలపై 100 శాతం పన్ను విధిస్తామన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ శాంతి చర్చలకు రాకపోతే పరిస్థితి తీవ్రంగా ఉంటుంని హెచ్చరించారు.

## హైదరాబాద్ నగరవాసులకు గుడ్‌న్యూస్

### ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌పై మంత్రి కీలక ప్రకటన



హైదరాబాద్ నగర వాహనదారులకు శుభవార్త. నగరంలోని ప్రముఖ ఎలివేటెడ్ కారిడార్‌లలో ఒకటైన ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు త్వరలోనే పూర్తి కానున్నాయి.ఈ మేరకు రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఈరోజు మంత్రి స్థానిక ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డితో కలిసి కారిడార్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. “కొన్ని అనివార్య కారణాల వల్ల ప్రాజెక్టు ఆలస్యమైందని.. అయితే ఈ ఏడాది దసరా నాటికి కారిడార్‌ను ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఆలస్యానికి ఎవ్వరినీ వ్యక్తిగతంగా బాధ్యులుగా నిలబెట్టాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు.ఉప్పల్ చౌరస్తాలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు, ఘట్‌కేసర్, యాదాద్రి, వరంగల్ వైపు వెళ్లే వాహనదారులకు వేగవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు ఈ ఎలివేటెడ్ కారిడార్ రూపుదిద్దుకుంది. ఈ ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మితమవుతోంది. దీని అంచనా వ్యయం రూ. 626.76 కోట్లు కాగా..భూసేకరణ వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోంది. భూసేకరణకి రూ. 330 కోట్ల నుంచి రూ. 768 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా. నిర్మాణానికి ఎదురైన సవాళ్లు ఈ ప్రాజెక్టు 2017లో ప్రారంభమైనా, అనేక సాంకేతిక, పరిపాలనా కారణాలతో పనులు నెమ్మదించాయి. మొదట ప్రాజెక్టును చేపట్టిన గాయత్రీ సంస్థ వెనక్కు తగ్గడంతో జాప్యం ప్రారంభమైంది. భూసేకరణ, యుటిలిటీల మార్పిడి (విద్యుత్ లైన్లు, నీటి పైపులు మొదలైనవి) వంటి సమస్యలు నిర్మాణాన్ని నిలిపివేశాయి.ఈ ఆలస్యాల కారణంగా రోజూ ఉప్పల్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతూ, ప్రజలు గుంతల రోడ్లపై ప్రయాణిస్తూ తీవ్ర అసౌకర్యాలు అనుభవిస్తున్నారు. ఈ కారిడార్ పూర్తి అయితే హైదరాబాద్ తూర్పు ప్రాంత ప్రజలకు పెద్దగా ఉపశమనం లభిస్తుంది. జాతీయ రహదారి 163 మీద రాకపోకలు సులభతరం అవుతాయి. ఔట్‌ఘట్, యాదాద్రి, వరంగల్ దిశగా ప్రయాణించే వాహనదారులకు ప్రయాణ సమయం తగ్గుతుంది. ఇది పూర్తి అయిన తర్వాత నగర రహదారి మౌలిక సదుపాయాల్లో ఒక కీలక మైలురాయిగా నిలుస్తుంది.

## ఉప్పల్, జమ్మికుంట రైల్వే స్టేషన్ లను సందర్శించిన సౌత్ సెంట్రల్ రైల్వే అసిస్టెంట్ డివిజనల్ మేనేజర్



**జమ్మికుంట, జులై 16( మన వార్త ప్రతినిధి):** ఉప్పల్, జమ్మికుంట రైల్వే స్టేషన్లను బుధవారం రోజున సౌత్ సెంట్రల్ రైల్వే అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గుప్తా సందర్శించారు. ఆయా రైల్వేస్టేషన్లో ప్రధానంగా నెలకొన్న సమస్యలపై , ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై గుప్త సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఉప్పల్ ఆర్‌ఓబి పనుల పురోగతిపై, సత్వర పూర్తి కోసం చేపట్టాల్సిన చర్యలపై గుప్తా రైల్వే అధికారులకు,గుత్తేదారుకు కీలక సూచనలు చేశారు. ఆ క్రమంలోనే సౌత్ సెంట్రల్ రైల్వే అసిస్టెంట్ డివిజనల్ మేనేజర్ గుప్తా బుధవారం రోజున ఉప్పల్ రైల్వే స్టేషన్ ను సందర్శించి , ఆర్‌ఓబి పనుల పూర్తి కోసం చర్యలకు ఉపక్రమించారు . ఉప్పల్ ఆర్‌ఓబి నిర్మాణంలో ప్రధానంగా గుత్తేదారిపై సిబిఐ కేసు కారణంగా ఆలస్యమైందని , మిగతా పనుల ఆలస్యానికి గల కారణాలను గుర్తించడం జరిగిందని, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశాలతో వేగవంతం గా పనులు పూర్తి చేయడానికి జమ్మికుంట రైల్వే స్టేషన్ ల పరిధిలో పలు సమస్యలను పరిష్కరించాలని సౌత్ సెంట్రల్ రైల్వే అసిస్టెంట్ డివిజనల్ మేనేజర్ గుప్తాకు జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి వినతిపత్రం సమర్పించారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, హుజూరాబాద్ పట్టణ అధ్యక్షులు తుర్పాటి రాజు, మండల అధ్యక్షులు రాముల కొమురయ్య, జమ్మికుంట మండల అధ్యక్షులు సంపత్ రావు, నర్సింహా రాజు తదితరులు పాల్గొన్నారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## ఆరోగ్య మహిళ” వైద్య పరీక్షలు వేగవంతం చేయాలి



**-ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి...**
**-ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలి...**
**-అన్ని మందులు అందుబాటులో ఉంచాలి...**
**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి...**

జమ్మికుంట ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ బుధవారం సందర్శించారు. వార్డులు, ఓపి విభాగం, ల్యాబ్, మెడికల్ స్టోర్స్, లేబర్ రూమ్ సందర్శించారు. వార్డులు పరిశీలించి రోగులతో మాట్లాడారు. ఆస్పత్రి సిబ్బంది వారికి అందిస్తున్న సేవలను గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆస్పత్రిలోని కాన్ఫరెన్స్ హాల్లో వైద్యాధికారులు, మెడికల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని, సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు ముందస్తు జాగ్రత్తలు సూచించాలని, వైద్య సహాయం అవసరం అనుకుంటే గర్భిణీలను ప్రసవ గడువు కంటే ముందే ఆస్పత్రిలో చేర్చుకోవాలని అన్నారు. ప్రతి నెలా ఓపి, ఐపి, ఆయుష్మాన్ భారత్, ఆరోగ్య మహిళ, డెలివరీల నెలవారి నివేదికలను సిద్ధం చేసి పంపాలని అన్నారు. రోగుల పట్ల మానవీయకోణంలో వ్యవహరించి వారికి సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని, ముఖ్యంగా బీపీ, షుగర్ సంబంధిత మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నప్పటికీ ప్రైవేటులో కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ప్రైవేట్ అంబులెన్సులు ఆస్పత్రికి దూరంగా నిలపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్ బాబు, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఆడపిల్ల సూపరింటెండెంట్ శ్రీకాంత్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ సనా పాల్గొన్నారు.

# స్త్రీల భద్రతపై షీ టీమ్ అవగాహన సదస్సు




**జహీరాబాద్, జులై 16 (మన వార్త):** మహిళల భద్రత పై భరోసా కల్పించడమే షీ టీమ్ లక్ష్యం అని జహీరాబాద్ డివిజన్ షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ నజీరొద్దిన్, కానిస్టేబుల్ గౌతమి అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక సంఘం పరిది రంజోల్‌లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షల్ పాఠశాలలో షీ టీమ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ కానిస్టేబుళ్లు మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పిస్తూ, మహిళల సమస్యలపై తక్షణం స్పందిస్తూ నేరాలను అరికట్టడానికి షీ టీమ్ కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 250 మహిళా హెల్ప్ స్త్రీ సాధికారతకు తోడ్పాటును అందిస్తూ, సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ, బాల్య వివాహాల నివారణకు కృషి చేతుందని సదస్సులో వివరించారు. కార్యక్రమంలో పాఠశాల బోధనా సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ కలిసిన బీఆర్ఎస్ మాజీ వైస్ ఎంపీపీ కృష్ణ గౌడ్



**గజ్వేల్ జూలై 16( మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో నూతన సబ్ ఇన్స్పెక్టర్ రఘుపతి గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి వారికి శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ధర్మారెడ్డి పల్లి బీఆర్ఎస్ మాజీ వైస్ ఎంపీపీ బిల్దే కృష్ణ గౌడ్ పిఏసి ఎస్ చైర్మన్ వెంకటేశం గౌడ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు నల్ల మాధవ్. రేడ్డి బిల్దే కిషన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఎంపీపీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జెడ్పి సీఈఓ ఎల్లయ్య




**చిన్న శంకరంపేట**
**జూలై 16 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**
సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెదక్ జడ్పీ సీఈఓ ఎల్లయ్య అన్నారు, చిన్న శంకరంపేట ఎంపీపీ కార్యాలయాన్ని మెదక్ జిల్లా జెడ్పి సీఈవో ఎల్లయ్య ఆకస్మికంగా సందర్శించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయ సిబ్బందితో గ్రామాల్లో స్వచ్ఛతను పాటించేందుకు సిబ్బంది కృషి చేయాలని, అలాగే ఎప్పటికప్పుడు పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించాలన్నారు. ప్రతి ఇంటి ముందు పరిశుభ్రత పాటించి ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఆయన సూచించారు. సిబ్బంది విధుల నిర్వహణపై సమీక్షించి, పలు అంశాలపై మాట్లాడారు. అనంతరం కార్యాలయ రికార్డులను పరిశీలించారు.

## ఎస్టీ రెసిడెన్షియల్ స్పోర్ట్స్ పాఠశాల, కళాశాలకు కుర్చీలో బల్లాలు అందజేసిన డాక్టర్ టివీపి చారి




**-ప్రభుత్వ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు దాతల సహకారంతో కుర్చీలు బల్లాలు అందజేత...**
**-రీజనల్ కోఆర్డినేటర్ గంగారం నాయక్...**
**-చేగుంట జూలై 16...**
**(మన వార్త ప్రతినిధి నరేందర్)**
చేగుంట మండల కేంద్రంలోని ఎస్టీ రెసిడెన్షియల్ స్పోర్ట్స్ పాఠశాల కళాశాలకు 3 లక్షల 50 వేల రూపాయలు తన సొంత డబ్బులు వెచ్చించి విద్యార్థులు చదువుకునేందుకు అదేవిధంగా ఉపాధ్యాయులు కూర్చునేందుకు బల్లాలు కుర్చీలను నార్సింగ్ గ్రామానికి చెందిన డాక్టర్ టివీపి చారి తన కుమారుడు టివీపి హర్షవర్ధన్ చారి లు అందజేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రీజనల్ కోఆర్డినేటర్ గంగారాం నాయక్ హాజరయ్యారు అనంతరం ఆయన చేతుల మీదుగా విద్యార్థులకు బల్లాలు అందజేశారు, అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థుల నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి ఈ సందర్భంగా రీజనల్ కోఆర్డినేటర్ గంగారం నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థుల కోసం దాతలు సహకరిస్తే వారు మరింత బాగా చదువుకునీ ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఆయన తెలిపారు ఈ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు కూర్చునేందుకు బల్లాలు లేవని తెలుసుకున్న డాక్టర్ టిడిపి చారి హర్షవర్ధన్ చారి లు ఎంతో గొప్ప మనసుతో అన్ని తరగతి గదులకు ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులు అందరూ కూర్చునే విధంగా బల్లాలు ఏర్పాటు చేయడంతో పాటు బెంచీలు, కుర్చీలు, కూడా అందజేయడం చాలా గొప్ప విషయమని, ఎంత డబ్బు ఉన్నా సేవ చేసే గుణం కొంతమందికే ఉంటుందని, మాట్లాడే పెదవుల కన్నా సేవ చేసే చేతులు మిన్న కాబట్టి ఇలాంటి సేవ చేసే గుణం కొంతమందిలోనే ఉంటుందని ఆయన అన్నారు, పాఠశాలకు అడగగానే ఫర్నిచర్ సమకూర్చిన డాక్టర్లకు వారు కృతజ్ఞతలు తెలిపారు, ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు దాతలు టివీపి చారి, హర్షవర్ధన్ చారి లను శాలువాలతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో నర్సాపూర్ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ చేగుంట కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చంద్రకళ తహశీల్దార్ శ్రీకాంత్ ప్రముఖ సంఘ సేవకుడు వాలిబాల్ అసోసియేషన్ జిల్లా నాయకులు ఆయిత పరంజ్యోతి, స్పోర్ట్స్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుమతి, పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు,

## సిపిఎం సీనియర్ నాయకుడు ఎర్రం సంజీవరావు కు పార్టీ జెండా కప్పి



**నివాళులర్పించిన సిపిఎంజిల్లా అధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 16 (మన వార్త ప్రతినిధి)**
సింగభూపాలెం గ్రామ సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు శాఖ సభ్యుల...
యర్నం సంజీవరావు పారేద్దేహాన్నికి.సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ఎర్రగుడ్డ పార్టీ జెండా కప్పి పూలదండలు వేసి ఘనమైన నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ యర్నం సంజీవరావు సింగభూపాలెం ప్రాంతం లో సిపిఎం పార్టీ పట్ల నిబద్ధత కలిగిన నాయకుడు పార్టీ ఎదుగుదల కోసం యెనలేని కృషి చేశారు పార్టీ మిటింగ్ అంటే ఎంత పని ఉన్న పక్కన పెట్టి మిటింగ్ హాజరుయ్యవాడుఅని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ.లిక్కి బాలరాజు.సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ.వీర్ల రమేష్.మండల కమిటీ సభ్యులు చప్పిడి వెంకటేశ్వర్లు.కాట్రాల తిరుపతిరావు.గండమాల భాస్కర్.నర్రా శివరామకృష్ణ.చింతల శ్రీనివాసరావు.కొండ కృష్ణ.బచ్చలకూర శ్రీనివాస్.భూక్యా శంకర్.బాలు వెంకటేశ్వర్లు.మైనేని వెంకటేశ్వర్లు.లిక్కి నాగరాజు.చిమట వెంకటేష్.ఉగ్గం కోటేశ్వరరావు.నల్లగొర్ల రమేష్.తీట్ల వరయ్య.తంబళ్ళ స్వామిదాస్ ఉప్పర్ల ప్రశాంత్.చేతుల సుందర్.బదుగుల శివ.పగడాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి..



**వేములవాడ , జూలై 16 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
వేములవాడ పట్టణంలోని గౌడ సంక్షేమ సంఘం (సెటిలర్స్) ఆధ్వర్యంలో జరిగిన పోచమ్మ బోనాల పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి బైరగోని రమేష్ గౌడ్, రంగు వెంకటేష్ గౌడ్,సంఘం అధ్యక్షులు ఎల్లాగౌడ్, ప్రధాన కార్యదర్శి వెంగళ శ్రీకాంత్ గౌడ్, రవి చంద్ర గౌడ్,కరుణాకర్,పులి రాజు గౌడ్,వెంకటేశ్వర్లు,అరుణాద్రి,బాలసాని తిరుపతి గౌడ్, రమేష్ గౌడ్, తదితరులు.

## పెట్రోల్ బంక్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి, మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి..




**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...**
**వేములవాడ , జూలై 16 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
మెప్మా ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ అర్బన్ మండలం పరిధిలోని మారుపాక వద్ద సర్వే నంబర్ 339 లో ఉన్న ఎకరం ప్రభుత్వ భూమిని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థలం హద్దులు సిద్ధం చేయాలని, మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు పెట్రోల్ బంక్ నిర్మాణ ఏర్పాటు కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి కింద మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ పర్యటనలో వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, డీటీసీపీఓ అన్సార్,పంచాయతీ రాజ్ ,ఇరిగేషన్ అధికారులు,డిపిఓ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా,ఉద్యోగాల రిజర్వేషన్ల మరో బీసీ బిల్లు కూడ కేంద్రంలో పెండింగ్లో విద్యార్థులకు తీవ్రనష్టం ఈ బిల్లుపై ఏ నిర్ణయం తీసుకోబోతుందో తెలుపాలి



**-పొలాస నరేందర్ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా...**
**వేములవాడ , జూలై 16 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో మరియు విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ గత మూడు మసాల క్రితం కేంద్ర ప్రభుత్వ ఆమోదముకై వేరు,వేరుగా పంపిన రెండు బిల్లుల ఆమోదంలో జాప్యం జరగడం,హైకోర్టు 30 రోజుల్లో రిజర్వేషన్లను ఖరారు చేయాలని ఆదేశించడంతో,గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలో పంచాయతీ రాజ్ చట్టం 2018 నీ సవరించి అర్డినెన్స్ జారి చేసి స్థానిక ఎన్నికలను జరుపుటకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు.విద్య,ఉపాధి,ఉద్యోగాలకు చెందిన మరో బీసీ రిజర్వేషన్ల బిల్లు కూడ కేంద్రంలో పెండింగ్లో ఉండడంతో బీసీ విద్యార్తులు పై చదువుల్లో కొత్త రిజర్వేషన్లతో అడ్మిషన్లు పొందుటలో మరియు ఉద్యోగాలు పొందుటలో తీవ్రంగా నష్ట పోతున్నారని,ఇప్పటికే ఇంజనీరింగ్, బీఈడీ,పీజీ,ఎంబీఏ, ఎంసీఏ, పాలిటెక్నిక్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు గైకోనబోతుందో తెలియజేయాలని నరేందర్ కోరారు.స్థానిక ఎన్నికల రిజర్వేషన్ల పెండింగ్ వల్ల ఆర్డినెన్స్ తో ఎన్నికలు జరుపుటకు నిర్ణయం తీసుకున్నారని, విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో బీసీలకు రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లు కూడ కేంద్రంలో పెండింగ్లో ఉన్నందున,ఇట్టి రిజర్వేషన్ల అమలుకై కూడ ఆర్డినెన్స్ తెస్తారా,లేక అసెంబ్లీ సాక్షిగా అఖిలపక్షాన్ని డిల్లీకి తీసుక వెళ్లి ప్రధానిని కలిసి ఒప్పించి, మెప్పించి చట్టబద్ధంగా, శాస్త్రీయంగా రిజర్వేషన్ల అమలుకు కృషిచెద్దామని, అసెంబ్లీలో ఇచ్చిన హామీ మేరకు అఖిలపక్షాన్ని డిల్లీకి తీసుకెళ్తార తెలియజేయాలన్నారు.ఈనెల 21 న బీసీ బిల్లుల ఆమోదం గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిల్లీ వెళ్తున్నారని మూడు రోజులు ఢిల్లీలోనే ఉంటారని వార్తలు వస్తున్న దృష్ట్యా,అఖిల పక్షాన్ని వెంట తీసుకెళ్ళి ప్రధానిని, రాష్ట్రపతిని కలిసి బిల్లులపై చర్చించాలని,ఆమోదం పొందేలా కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నరేందర్ విజ్ఞప్తి చేశారు.

## వసతి గృహాల నిర్వహణ నిర్లక్ష్యం పై బండి మోహన్ ఆగ్రహం



**-విద్యార్థుకు ప్రత్యామ్నాయ వసతి కల్పించాలని డిమాండ్...**
**జహీరాబాద్, జులై 16 (మన వార్త):** షెడ్యూల్డు కులాల వసతి గృహాల నిర్వహణపై తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని బిఆర్ఎస్ జహీరాబాద్ నియోజకవర్గం ఎస్సీసెల్ అధ్యక్షులు బండి మోహన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణం లతీఫ్ రోడ్ లో గల షెడ్యూల్డ్ కులాల బాలికల వసతి గృహం యొక్క ప్రహారీ గోడ కూలి పక్షం రోజులు గడుస్తున్న పట్టించుకునే నాథులే లేరని బండి మోహన్ మండిపడ్డారు. బుధవారం ఎస్సీ బాలికల వసతి గృహాన్ని బండి మోహన్ సందర్శించి విద్యార్థినులతో మాట్లాడి, అక్కడ నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రేవంత్ సర్కార్ ధళితుల పట్ల కపట ప్రేమ చూపిస్తూ ఎస్సీ విద్యార్థుల గురుకులాల, ఎస్సీ వసతి గృహాల సమస్యలను గాలికి వదిలేశారని విమర్శించారు. విద్యాశాఖ మంత్రిని నియమించక పోవడంతో, విధ్యపట్ల సిఎం కు ఉన్న నిర్లక్ష్యం తెలుస్తుందని అన్నారు. ఒకటిన్నర సంవత్సరంలో అనేక మంది విద్యార్థులు విషాహారంతో చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ గురుకులాల్లో, సంక్షేమ వసతి గృహాల్లో సమస్యలు తిష్ట వేశాయని ఆరోపించారు. పారిశుధ్య లోపంతో అంటూ రోగాలకు గురై విద్యార్థులు అనారోగ్యాల పాలవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. స్థానిక ఎస్సీ బాలికల వసతి గృహం 35 ఏండ్ల క్రితం నిర్మించినది కావడంతో, శిధిలావస్థకు చేరిందన్నారు. దీనితో విద్యార్థులు భయంతో చదువుకొనుటకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నూతన భవనం నిర్మించే వరకు విద్యార్థులను ఇతర భవనం లోకి మార్చాలని కోరారు. విద్యార్థులను వారంలో సురక్షిత భవనం లోకి మార్చకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. హాస్టల్ ను సందర్శించిన వారిలో కోహీర్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు జే రవి కిరణ్, బిఆర్ఎస్ విద్యార్థి విభాగం జహీరాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు రాకేష్, ఎస్సీసెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప తదితరులు ఉన్నారు.

## మహంకాళి దేవాలయ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం...



**-దేవాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు నహకరించాలి దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు...**
**-రామాయంపేట...**
**జూలై 16 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
రామాయంపేట మహంకాళి దేవాలయ అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ సహకారంతో నిధులు తీసుకురావడం జరుగుతుందని దేవాలయాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని టి పి సి సి సభ్యులు చౌదరి సుప్రభాతారావు అన్నారు, రామాయంపేట పట్టణంలోని శ్రీ మహంకాళి దేవాలయం అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారం బుధవారం మహంకాళి దేవాలయంలో నిర్వహించారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులలో 12 మందిని నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులుగా దోమకొండ యాదగిరి, మర్కు గంగారం, పిట్ల ప్రకాష్, బైరం స్వప్న కుమార్, అనిత శ్రీశైలం, దారం సంతోష్ కుమార్, భూమా కిషన్, గుడాల లింగం, రామచంద్రం, సత్తయ్య, మంజుల సుందర్ సింగ్, సామల రవి,లను నియమించారు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యును దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు, దేవాలయ ఈవో రవికుమార్ లు నియామక పత్రాలను అందజేసి ప్రమాణస్వీకారం చేయించారు, ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని సభ్యులు తెలిపారు, నూతనంగా నియామకమైన ఆలయ కమిటీ సభ్యులను టిపిసిసి రాష్ట్ర నాయకులు చౌదరి సుప్రభాత రావు, మాజీ జెడ్పిటిసి సరాఫ్ యాదగిరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు యుగంధర్ రావు, ఎనిశెట్టి అశోక్ గుప్తా తోపాటు గ్రామస్తులు,మిత్రులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా ఆలయ ఈవో రవికుమార్, ఆలయ అనువంశిక ధర్మకర్త మరియు చైర్మన్ సరాఫ్ పాండురంగాచారి,టి పి సి సి రాష్ట్ర నాయకులు చౌదరి సుప్రభాత రావు, లు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఈనెల 18వ తేదీ నుండి నిర్వహించే ఆషాడ మాస ఉత్సవాలు ఆలయ వార్షికోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని వారన్నారు, ఆలయ అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ సహకారంతో ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకుపోయి ఆలయ అభివృద్ధి కోసం మరిన్ని నిధులు తీసుకువచ్చి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు దేమే యాదగిరి, సుందర్ సింగ్, చిలుక గంగాధర్, అల్లాడి వెంకటేష్, చింతల స్వామి, బాలు, పోచమ్మల అశ్విని శ్రీనివాస్, దామోదర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్వాల్ బోనాల వివాదంపై డీజీపీని కలిసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి..



**మల్కాజ్గిరి జూలై 16 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని):** అల్వాల్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఇటీవల నిర్వహించిన బోనాల పండుగ సందర్భంగా జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఉల్లంఘనపై తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డిజిపి డాక్టర్ జితేందర్‌ను మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్ గౌడ్, ఇతర నాయకులతో కలిసి డీజీపీ కి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉన్నతాధికారుల అప్రస్తుతం, ప్రజాప్రతినిధుల గౌరవాన్ని దిగజార్చే ప్రవర్తన జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. డీజీపీ డా. జితేందర్ ఈ అంశాన్ని సానుకూలంగా పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు సమాచారం. ఈ సమావేశానికి లడ్డూ నరేందర్ రెడ్డి, అనిల్ కిషోర్ గౌడ్, పవన్, ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి, అరుణ్, తదితరులు హాజరయ్యారు.

## మేడపల్లి లక్ష్మీనారాయణ పార్థీవ దేహానికి నివాళులర్పిస్తున్న



**-కురిమెల్ల శంకర్...**
**-బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు...**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 16( మనవార్త ప్రతినిధి)**

కొత్తగూడెం నాయి బ్రాహ్మణ సేవా సంఘం మొట్టమొదటి అధ్యక్షుడువేడపల్లి ఎల్లయ్య కుమారుడు మేడేపల్లి లక్ష్మీనారాయణ వయసు 73 గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో సతమతమవుతూ పరమపదించారు విద్యానగర్ పంచాయతీలోని వారి సొంత గృహంలో అంతిమ దహన సంస్కారాల నేపథ్యంలో దేహానికి బహుజన్ సమాజ్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు కురిమెల్ల శంకర్ నివాళులర్పించారు వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారుఈ కార్యక్రమంలో మాజీ నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కడియాల సత్యనారాయణ కురిమెల్ల దుర్గయ్య, చుంచుపల్లి మండల అధ్యక్షులు కడియాల శ్రీనివాస్ మాదాసు పరుశురాం అవదు రాందాస్ తదితరులు పాల్గొన్నారు

## 108 బంగారు పుష్పాలతో శ్రీనివాసుడికి అష్టదళ పాదపద్మార్చన....



**-స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి నిత్య కళ్యాణ మహోత్సవం...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 16 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో , శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ బుధవారం రోజు చేయగా భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు. తెలంగాణ యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఉదయం 10:30 లకు శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంటేశ్వరు స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధానార్చకులు తిట్టకవి శ్రావణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారి నిత్య అన్న ప్రసాద వితరణలో నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు శ్రీవారిని మాడవీధులలో ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం వేంకటేశ్వరస్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## ష్ గప్ చుప్ ఎక్కడి అక్రమ రేషన్ బియ్యం స్మగ్లర్స్ అక్కడే....



**కల్వకుర్తి. జూలై 16. మన వార్త ప్రతినిధి.** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో ఉమ్మడి రాష్ట్రంలోనే చేయి తిరిగిన, పేరుగాంచిన రేషన్ రీసైకిలింగ్ బియ్యం మాఫియా కు ప్రస్తుతం చెక్ పడినట్లు కల్వకుర్తి పట్టణంలో చేర్చనీయాంశంగా మారింది. గత నెల పట్టణంలోని కాటన్ మిల్ దగ్గరలో ఓ రైస్ మిల్ పై రాష్ట్ర విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించగా పెద్ద మొత్తంలో రేషన్ బియ్యం పట్టుబడ్డాయి. పట్టుబడిన బియ్యానికి సంబంధించిన కథనాలు చూసిన కల్వకుర్తి పట్టణ ప్రజలు ఒక్కసారిగా ఆశ్చర్యంతో కంగుతిన్నారు. ఇంత పెద్ద మొత్తంలో బియ్యం దొరకడం ఇదే మొదటిసారా అంటూచర్చలుమొదలయ్యాయి. పట్టుబడ్డ బియ్యాన్ని, తదుపరివిచారణను జిల్లా అధికారులకు ఒప్పజెప్పడంతో ఎప్పటిలాగే 6ఏ కింద కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నట్లు అప్పట్లో ఆరోపణలు వినిపించాయి. కాగాఅయినా పట్టు వీడని విక్రమార్కుడిలా ఆ మిల్లు యజమాని మునిపటిలాగే ఎదేచ్ఛగా వ్యాపారం సాగించారు. అనంతరం మరో మిల్లులో విజిలెన్స్ అధికారులకు బియ్యం పట్టుపడ్డాయి. కాగా అవి రేషన్ బియ్యం కాదంటూ మొదట్లో జిల్లా అధికారులు రిపోర్ట్ ఇవ్వడంతో రాష్ట్ర అధికారులు తిరిగి ఆ బియ్యాన్ని కేంద్ర పరిశీలన విభాగానికి అందించడంతో అవి పేదల బియ్యమేనని తేలినట్లు సమాచారం. ఆగ్రహించిన రాష్ట్ర అధికారులుజిల్లా అధికారులపై మండిపడ్డట్టు జిల్లా గోదాము అధికారులను విధుల నుండి తప్పించినట్లు కల్వకుర్తి పట్టణంలోచర్చించుకుంటున్నారు. కాగా విజిలెన్స్ ఉన్నతాధికారులు క్రమం తప్పకుండా పట్టణానికి వస్తూ పోతున్నారని సమాచారం అందుకున్న బియ్యం మాఫియా " ష్ గప్ చుప్" గా అధికారులు వస్తున్నారు పారిపో. లేకపోతే దొరికిపోతావు అన్నట్లుగా మిల్లులకు తాళాలు వేసి గప్ చుప్ అయ్యారు. ఈ అధికారులదాడుల వెనుకతోటి మిల్లర్లే ఫిర్యాదు చేస్తున్నట్లు ఈ కథనంలో కొసమెరుపు.

## కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖకు ధన్యవాదాలు తెలిపిన భువనగిరి ఎంపీ చామల...



**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 16 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఘట్కేసర్-యాదాద్రి (రాయగిరి) 33 కి.మీ ఎం ఎం టీ ఎస్ విస్తరణకు సంబంధించి "జీరో అవర్" సందర్భంగా తేదీ 03/04/2025 న భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నకు సమాధాన మిచ్చినందుకు కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి రవనీత్ సింగ్ బిట్టుకి ప్రత్యేక ధన్యవాదాలు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి 100 కోట్లు చెల్లించినందుకు , రైల్వేలు ఈ ప్రాజెక్టుకు పూర్తిగా నిధులు సమకూర్చినందుకు మీకు మరియు అశ్విని వైష్ణవ్ కి భువనగిరి ప్రజల తరపున నా అభినందనలు తెలియజేస్తున్నమన్నారు. భూ సేకరణకు సంబంధించి ఈ పనిని వేగవంతం చేయడానికి సంస్థతో సమన్వయం చేసుకుంటుందని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## కలెక్టరేట్ ను సందర్శించిన మంత్రి కోమటిరెడ్డి...



**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 16 / మన వార్త జిల్లా ప్రతినిధి**

బుధవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో రోడ్లు భవనాలు , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లు , నూతన రేషన్ కార్డుల ప్రక్రియ పై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య , జిల్లా కలెక్టర్ హనుమంత రావు , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహిళలకు రేవంత్ సర్కార్ పెద్దపీట...



**-భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 16 / మన వార్త జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం రోజు ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని ఏ.ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తోపాటు జిల్లా కలెక్టర్ హనుమంతరావు , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం ఏ సంక్షేమ పథకాలు మొదలుపెట్టిన ముందు మహిళలకు ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందన్నారు. సంక్షేమ పథకాలు మహిళలు ధైర్యంగా ముందుకు తీసుకుపోతున్నందుకు మహిళలందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందన్నారు. మహిళలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్ , 500 రూపాయలకే వంట గ్యాస్ ఇచ్చి మహిళలను ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. ఆరోగ్యం సరిగా లేకపోతే ఆరోగ్య శ్రీ ద్వారా ప్రభుత్వం నుండి 5 లక్షల నుండి 10 లక్షల వరకు ఇస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు కూడా మహిళల పేరు మీదనే పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇలా ఏ రంగంలో చూసినా మహిళలకే ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఐకెపి కేంద్రాల ద్వారా 10 లక్షల క్వింటాల మహిళలు ధాన్యం సేకరించి దాదాపు 3 కోట్ల కమిషన్ సాధించారన్నారు. ఇవన్నీ మహిళలతోనే సాధ్యమన్నారు. బ్యాంకు లింకేజీ ద్వారా తీసుకున్న లోన్లను నూటికి నూరు శాతం చెల్లించినందున మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తి , స్టేట్ డిజిఓ ట్రెజరర్ మందడి ఉపేందర్ రెడ్డి , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , మహిళా సమైక్య అధ్యక్షురాలు రేణుక ప్రజా ప్రతినిధులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 23న విద్యాసంస్థలు బంద్ చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు....




**-ప్రవేట్ విద్య సంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలి...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 16 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు , జూనియర్ కళాశాలల్లో నెలకొన్న తీవ్రమైన సమస్యలను పరిష్కరించాలని , అదే సమయంలో ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు ఉద్య మానికి సిద్ధమయ్యాయి. అందులో భాగంగా ఈ నెల 23న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు , జూనియర్ కళాశాలల బంద్‌కు వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం హిమాయత్ నగర్‌లోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో బంద్ పోస్టర్‌ను ఆవిష్కరించి తమ ఆందోళనను తెలియజేశారు. తెలంగాణ విద్యా వ్యవస్థలో పాతుకుపోయిన లోపాలను , ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఈ బంద్ ద్వారా హైలైట్ చేయాలని వారు లక్ష్యంగా పెట్టుకున్నారు. విద్యార్థి సంఘాల ప్రధాన డిమాండ్లు. విద్యార్థి సంఘాలు తెలంగాణ ప్రభుత్వానికి సమగ్రమైన డిమాండ్లను సమర్పించాయి. ఇవి రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల మార్పులను ఆశిస్తున్నాయి. వాటిలో ముఖ్యంగా ప్రైవేటు , కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం , ప్రైవేట్ , కార్పొరేట్ విద్యా సంస్థలు ఇష్టాను సారంగా ఫీజులు పెంచడం వల్ల పేద , మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని విద్యార్థి సంఘాలు తమ ఆవేదనను వ్యక్తం చేశాయి. ఈ దోపిడీని అరికట్టడానికి ఒక కఠినమైన ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అంతే కాకుండా..విద్యాశాఖకు పూర్తి సమయం కేటాయించే ప్రత్యేక మంత్రి లేకపోవడం వల్ల విధాన నిర్ణయాలు , అమలులో జాప్యం జరుగుతోందని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. విద్యా వ్యవస్థకు సమర్థవంతమైన నాయకత్వం అవసరమని వారు అంటున్నారు.

## అల్వాల్ బోనాల చెక్కుల వివాదంపై సీపీ అవినాష్ మహంతిని కలిసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి..



**మల్కాజ్గిరి, జూలై 16 మనవార్త జిల్లా ప్రతినిధి, అంతోని):** అల్వాల్‌లోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఇటీవల జరిగిన బోనాల పండుగ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగిందని ఆరోపిస్తూ, మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో పలువురు కార్పొరేటర్లు మరియు నాయకులు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి నీ కలిశారు. ఈ సందర్భంగా డెలిగేషన్ కమిషనర్ కి వినతి పత్రం అందజేసి, ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధుల గౌరవాన్ని కాపాడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమం నిర్వహణలో జరిగిన అవినీతిని మరియు ప్రాధాన్యత లేకుండా ప్రవర్తించిన అధికారుల తీరును అధికారికంగా డీజీపీ కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి స్పందిస్తూ, ఈ అంశాన్ని గమనించామని, అవసరమైన స్థాయిలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్లు మరియు నాయకులు శాంతిశ్రీనివాసరెడ్డి,సబితా అనిల్ కిషోర్ గౌడ్,బద్దం పరశురామ్ రెడ్డి,ఏకే మురుగేష్,లడ్డు నరేందర్ రెడ్డి,అనిల్ కిషోర్ గౌడ్,డోలి రమేష్,హేమంత్ పటేల్,ఢిల్లీ పరమేష్,చిందం శ్రీనివాస్,శివగౌడ్,మోసిన్,సందీప్,శైలేందర్,దినేష్,సుమన్ గౌడ్,సురేష్,పవన్,ప్రశాంత్ రెడ్డి,రేవంత్ రెడ్డిదేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన...



**–మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ...**

**కుత్బుల్లాపూర్, జులై 16,(మన వార్త ప్రతినిధి రాజు)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన యం.మహేష్ కు రూ.18,500/–, కోట వెంకటేష్ కు రూ.32,500/–, ఎ.ప్రసాద్ కు రూ.26,000/–, మహమ్మద్ షహనాజ్ బేగం కు రూ.60,000/–, షహీన్ ఫాతిమా కు రూ.49,000/–, కొంగరి ఎల్లేష్ కు రూ.60,000/–ల సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేశారు.. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ ఆర్థిక సహాయం నిరుపేదలకు వరంగా మారిందాన్నారు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని కొనియాడారు.ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడమే మన ముఖ్యమంత్రి ప్రధాన లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## జిహెచ్ఎంసి లో క్యూసి ఇంజినీర్ల చెత్త వ్యవస్థను రద్దు చేయాలి బీజేపీ డిమాండ్



**మల్కాజ్గిరి జిల్లా జూలై 16 మనవార్త జిల్లా ప్రతినిధి అంతోని :** మల్కాజ్గిరి నియోజకవర్గం జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగంలో అమలవుతున్న క్వాలిటీ కంట్రోల్ ఇన్స్పెక్షన్ విధానం వల్ల ప్రజలకు తీరని ఇబ్బందులు ఎదురవుతున్నాయని భారతీయ జనతా పార్టీ ఘనంగా అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ వ్యవస్థ ఉద్యోగుల నిర్లక్ష్యానికి నిలువెత్తిన ఉదాహరణగా మారిందని, ప్రజా సేవకు విఘాతం కలిగిస్తున్నదని బీజేపీ మండిపడింది.పనుల నత్తనడక క్వాలిటీ కంట్రోల్ ఇన్స్పెక్టర్ ఇంజనీర్ల వల్లే.కొత్త ప్రతిపాదనలు వేయాలంటే, ఇంజనీర్ వచ్చి పరిశీలించి రిపోర్ట్ ఇవ్వాలి అయితే వారిని పలకరించడమే పెను సవాల్.ఫైలులు వారి వద్దకు పంపించి సంతకాలు తెచ్చుకోవాల్సిన పరిస్థితి.పనులు పూర్తైన తర్వాత కూడా అనుచిత డబ్బులు చెల్లించక తప్పని వాతావరణం. జిహెచ్ఎంసి పై ఏడాదికి కోట్ల భారం ఒక్కో క్యూ సి ఇంజనీర్ పై ఏటా రూ. 25%–%30 లక్షల వరకు వ్యయం.కానీ వారు చేసే పని తక్కువ, అడ్డంకులు మాత్రం ఎక్కువ. జిహెచ్ఎంసి పాలసీపై అవగాహన లేకుండానే వ్యవహారం. క్యూ సి ఇంజనీర్లకు జిహెచ్ఎంసి విధానాలపై సరైన అవగాహన లేదని తీవ్ర విమర్శలు.పని తీరును మెరుగుపరచాల్సిన స్థానంలో ప్రతిసారీ ఆలస్యం, అవినీతి, ప్రజలకు ఇబ్బంది.బీజేపీ డిమాండ్ క్యూ సి. ఇంజనీర్ వ్యవస్థను వెంటనే రద్దు చేయాలి.ఇంజనీరింగ్ పనులకు డి ఈ. డిప్యూటీ ఇంజనీర్. ఎస్ ఈ.లనే పూర్తి బాధ్యతదారులుగా నియమించాలి.ఇలాంటి పనికి రాని వ్యవస్థ జిహెచ్ఎంసి లో ఉండరాదు. ఇది పన్ను చెల్లించే ప్రజల డబ్బుతో నడుస్తున్న సంస్థ. సమర్థతతో, పారదర్శకంగా పనిచేసే విధంగా విధానాలను మార్చాలి.భారతీయ జనతా పార్టీ ప్రతినిధి కార్పొరేటర్ శ్రావణ్ అన్నారు.

## 5 ఏళ్లు దాటాక పిల్లల ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి..




**–7 ఏళ్లు దాటినా చేయకపోతే డీ యాక్టివేట్...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 16 / మన వార్త జిల్లా ప్రతినిధి**
బాల ఆధార్ తీసుకున్న పిల్లలు ఐదేళ్ల తర్వాత తప్పనిసరిగా వేలిముద్రలు , కనుపాపలు , ఫొటో అప్‌డేట్ చేయాలని , లేకపోతే వారి ఆధార్ డీ యాక్టివేట్ అవుతుందని భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ పేర్కొంది. ఐదేళ్ల లోపు పిల్లలకు బయోమెట్రిక్ , ఐరిస్ అవసరం లేకుండా కేవలం ఫొటో మాత్రమే తీసుకొని యూఐడీఏఐ బాల ఆధార్ ఇస్తుంది. అటువంటి పిల్లలు ఏడేళ్లు దాటక మునుపే తప్పనిసరి వారి బయోమెట్రిక్ , ఐరిస్ , ఫొటోను వారి దగ్గరలోని ఆధార్ కేంద్రాలలో అప్‌డేట్ చేసుకోవాలని వారి ఆధార్‌లో నమోదై ఉన్న ఫోన్ నెంబర్‌కు యూఐడీఏఐ సందేశాలు పంపించింది. ఐదు నుంచి ఏడేళ్ల లోపు పిల్లలు ఆధార్ అప్‌డేట్ చేసుకుంటే ఉచితమని , ఏడేళ్లు దాటిన పిల్లలకు రూ.100 చెల్లించాలని తెలిపింది.

## ఆలయ కమిటీ డైరెక్టర్గా నియామకానికి సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపిన సంతోష్ కుమార్ గుప్తా



**రామయంపేట జూలై 16 (మన వార్తా ప్రతిని నరేందర్)**
రామాయంపేట పట్టణంలోని శ్రీ మహాంకాళి దేవాలయ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు, నూతన కార్యవర్గంలో రామాయంపేట పట్టణానికి చెందిన దారం సంతోష్ కుమార్ గుప్తాను నియమిస్తూ ఆయనకు నియామక పత్రాన్నీ అందజేశారు, శ్రీ మహంకాళి దేవాలయ కమిటీ డైరెక్టర్గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్, టిపిసిసి సభ్యులు చౌదరి సుప్రభాత్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సరాఫ్ యాదగిరి, రామాయంపేట ఆర్యవైశ్య సంఘ సభ్యులకు నాయకులకు దారం సంతోష్ గుప్త ధన్యవాదాలు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకుల నమ్మకాన్ని వమ్ముచేయకుండా దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని, దేవాలయ కమిటీ సభ్యుల సహకారంతో అభివృద్ధిలో పాలు పంచుకుంటానని, ఈనెల 18వ తేదీ నుండి నిర్వహించే శ్రీ మహంకాళి దేవాలయ వార్షికోత్సవం, జాతర ఉత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని, దేవాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు,

## ఘనంగా కాంగ్రెస్ యువ నాయకులు సమీర్ జన్మదిన వేడుకలు





**గజ్వేల్ జూలై 16 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ సహనాజ్ సమీర్ సేవలు అభినందనీయం అని మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనకయ్య గౌడ్ అన్నారు బుదవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సమీర్ జన్మదిన వేడుకలు అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమల రెడ్డి, తండా కనకయ్య గౌడ్, కన్న యాదవ్, కప్ప భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు సమీర్ జన్మదినం సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగిందని రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు స్వీకరించాలని కోరుకోవడం జరిగిందని అన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**మల్యాల, జులై 16(మన వార్త ప్రతినిధి)**
మల్యాల మండల బిజెపి అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సంస్థల కార్యాశాల ఏర్పాటు చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ.. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలిపే లక్ష్యంగా పనిచేయాలని, మండలంలోని అన్ని స్థానాలను కైవసం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు ఇవ్వడంలో విఫలం అయిందని, 420 హామీల పైన ఇంటింటికి ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు. ఎంపీటీసీలు సంఘని రవి. కొల్లూరు గంగాధర్ .రాచర్ల రమేష్. కొడుదల రాజయ్య. కిల్లేటి రమేష్. ముదిగంటి రాజు. బొట్ల ప్రసాద్. లక్ష్మారెడ్డి. కోను లక్ష్మణ్. కొండబత్తిని గంగాధర్. పిల్లి రాజశేఖర్. మల్లేశం యాదవ్. పొన్నగంటి గౌతమ్. కర్బుజా చక్రం గౌడ్.బాలే గంగ స్వామి. పొన్నం సాయి కుమార్. జనగం రాములు. కటకం లత. అవుదుర్తి రమ. కట్ట జ్యోతి. హర్షవర్ధన్, నక్క ఆనందం. బూత్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే



**మల్యాల, జులై 16(మన వార్త ప్రతినిధి)**
మల్యాల మండలం నూకపల్లి గ్రామానికి చెందిన బిజెపి నాయకులు,మాజీ ఉపసర్పంచ్ నులుగొండ సురేష్ తో పాటు, మరో 30 మంది కార్యకర్తలు స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు తప్పకుండా గుర్తింపుని ఇస్తామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, మల్యాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనంద రెడ్డి, యూత్ అధ్యక్షుడు శనిగరం తిరుపతి, మ్యాక లక్ష్మణ్, మిట్టి శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల శ్రీనివాస్ గుప్తకు ఆహ్వాన పత్రిక అందజేసిన వంగపల్లి అంజయ్య స్వామి



**గజ్వేల్ జూలై 16 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
యాదగిరి గుట్ట భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం ఆశ్రమ నిర్వాహకులు వాసవి మాత ఉపాసకులు, ఐ వి ఎఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఐ వి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, టి పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తను మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ఈ నెల 29 న నిర్వహించే నాగుల పంచమి వేడుకలు,ఆలయంలో నిర్వహించే ప్రత్యేక పూజల్లో పాల్గొన వలసిందిగా ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఐ వి ఎఫ్ నాయకులు కుకటం చంద్ర శేఖర్ గుప్త, బిజ్జల శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు

## చేగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకర్షణకంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి శ్రీరామ్...




**చేగుంట జూలై 16**
**(మన వార్త ప్రతినిధి నరేందర్)**
చేగుంట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు, అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించి సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని, ప్రతిరోజు ఆశ వర్కర్లతో గ్రామాలలో ఫీవర్ సర్వేలు నిర్వహించాలని తెలిపారు, వర్షాకాలం పూర్తయ్యే వరకు జాగ్రత్తగా ఉండాలని ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సిబ్బందికి సూచించారు, గ్రామాలలో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించాలని ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు, విధులలో ఎవరు కూడా నిర్లక్ష్యం వహించకూడదని వర్షాకాలం పూర్తయ్యే వరకు ప్రతి ఒక్కరు జాగ్రత్తగా తమ విధులు నిర్వహించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆయన వైద్య సిబ్బందిని ఆదేశించారు, ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి అనిల్ రెడ్డి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నవ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి రాష్ట్రాల బార్ కౌన్సిల్ మెంబర్ కి ఘన సన్మానం



**దేవరకద్ర,జులై16(మన వార్త ప్రతినిధి)**
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల హైకోర్ట్ బార్ కౌన్సిల్ మెంబర్ భైరపాక జయాకర్ ను వనపర్తి సీనియర్ సివిల్ కోర్ట్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ మునగారి కృష్ణ ఆధ్వర్యంలో కొత్తకోటలో ఘన స్వాగతం పలికారు. కొత్తకోట మండలం ఆమడబాకుల స్టేజి దగ్గర ఉన్న సాయిరాం రెస్టారెంట్ లో వారిని కలుసుకొని దళిత జర్నలిస్టుల పోరం రాష్ట్ర వర్కింగ్ కార్యదర్శి ధనుష్ శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం న్యాయసేవలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు యాదగిరి,సురవరం రవీందర్, సమీర్, రాంబాబు, రాకేష్, వికాస్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హనుమాన్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బోనాల జాతర



**జగిత్యాల జులై 16 మనవార్త ప్రతినిధి సాకేత**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ హనుమాన్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజు బోనాల కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. మహిళలు వారి ఇంటి నుండి బోనాలు పట్టణంలో గల గాజుల పోచమ్మ ఆలయానికి వందలాది సంఖ్యలో తరలివచ్చి బోనాన్ని సమర్పించారు. ప్రతి సంవత్సరం కూడా ఆషాడ మాసంలో వారు ఎంతో అమితంగా కొలుచుకుని అమ్మవారిని ఆరాధించి విశేషంగా అందరూ మహిళలు కలిసి బోనం తేవడం చాలా సంతోషం గా ఉందని మహిళలు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ హనుమాన్ శ్రీ హనుమాన్ మున్నూరు కాపు సంఘం మహిళలు మరియు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపికి రాజీనామా చేసిన మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్...



**నిజాంపేట జూలై 16 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
బీసీలకు భారతీయ జనతా పార్టీ అన్యాయం చేస్తుందని భారతీయ జనతా పార్టీకి తన రాజీనామాను చేస్తున్నట్లు బిజెపి సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం విలేకరుల తో మాట్లాడుతూ చాలా రోజులుగా పార్టీలో కొంత సందిగ్గత నెలకొనడం జరుగుతుందని భారతీయ జనతా పార్టీ ఏ సిద్ధాంతంతో వచ్చిందో వాటిని తుంగలో తొక్కిందని అయన ఆరోపించారు. బిజెపి నాయకులు వాళ్ళ వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడుకున్నారని, ఎన్నో ఆశయాలతో నరేంద్ర మోడీ నాయకత్వంలో పనిచేయాలని పార్టీలో చేరిన నుండి ఈరోజు వరకు ఎంతో మంది కార్యకర్తలు నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఎంపీ రెండు ఎలక్షన్లలో అలుపెరుగని పోరాటం చేసానన్నారు. భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం తెలంగాణలో బీసీలకు పెద్దపీట వేస్తామని నరేంద్ర మోడీ ఎన్నో సందర్భాలలో చెప్పారని ఈమధ్య జరిగిన పరినమాణాలలో తెలంగాణకు కాబోయే చీఫ్ బీసీ అని చెప్పడం జరిగిందని. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో 42 శాతం రిజర్వేషన్ తో పాటు బీసీలకు పెద్దపీట వేయాలని భారతీయ జనతా పార్టీ సీరియస్ గా ప్రజల్లోకి తీసుకెళ్లడం జరిగిందన్నారు. జాతీయ నాయకత్వం తీసుకున్న నిర్ణయాలు గాని స్థానికంగా చూస్తున్న చర్చలు గాని బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ప్రతి కార్యకర్తలో కూడా కనిపిస్తున్నటువంటి నగ్న సత్యం అన్నారు. మొన్న రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేస్తే పార్టీ పెద్దలు పిలిచి సర్ది చెప్తారనుకుంటే సర్ది చెప్పకపోగా ఒక బీసీ బిడ్డ రాజీనామా ఆమోదించడం అలాగే తెలంగాణకు బీసీ చీఫ్ ను ఆమోదించకపోవడం గతంలో రాష్ట్ర బీసీ చీఫ్ ను మార్చి అగ్రవర్ణాలకు ఇవ్వడం ఇవన్నీ చూస్తూ ఉంటే మనస్సు కలచి వేసిందని బాధ పెరిగిపోతుందన్నారు. అందరికీ సమన్యాయం అన్న బిజెపి పార్టీ సమన్యాయం చేయడంలో విఫలం అయ్యారని పార్టీ సిద్ధాంతాన్ని తుంగలో తొక్కుతున్నారనే బాధ. ఇప్పటికైనా జాతీయ రాష్ట్ర జిల్లా నాయకత్వం మారి ప్రజల యొక్క గ్రౌండ్ లెవెల్ కార్యకర్తల అభిప్రాయాల మేరకు పనిచేసినట్లు ఉంటే పార్టీ బతుకుతుందని లేకపోతే తెలంగాణలో సజీవ సమాధి అవుతుందనే ఉద్దేశంతో రాజీనామా లేఖను భారతీయ జనతా పార్టీ కార్యాలయానికి పంపించామని తెలిపారు. రానున్న రోజుల్లో తన యొక్క కార్యచరణ విధివిధానాలను వెల్లడిస్తామని తెలిపారు.

## సరళ సాగర్ నీళ్లు విడుదల....



**దేవరకద్ర,జులై 16(మన వార్త ప్రతినిధి)**
వనపర్తి జిల్లా మదనపురం మండలం సరళ సాగర్ ప్రాజెక్టు లెఫ్ట్ కెనాల్ నుండి ఆయకట్టు పంట పొలాలకు అధికారులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి సాగు నీటిని విడుదల చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్.. మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురవడం,రైతుల పంట పొలాలకు నీటిని విడుదల చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

## స్మశానవాటికని సైతం వదలని భూ కబ్జాకోరులు



**కీసర జూలై 16 (మన వార్త ప్రతినిధి)**
కీసరలో గ్రామంలోని సర్వేనంబర్ 9 లో కబ్జాకు గురిముదిరాజ్ కులస్తుల స్మశానవాటిక కాపాడాలన్న ముదిరాజ్ సంఘం,తండ్రిని చూడని కొడుకు ఆవేదన :మా నాన్నమిధ ప్రేమతో అప్పుడప్పుడు స్మశానవాటికకి వచ్చి గోరిని శుభ్రపరిచే వాడిని,కానీ ఇప్పుడిక్కడ గోరి ఆనవాళ్లులేకుండా చేసారని కన్నీరు పెట్టుకున్న శ్రీనివాస్ ముదిరాజ్.దమ్మాయిగూడా మున్సిపాలిటీ కీసర మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్తులకు చెందిన స్మశాన వాటికను కొందరు కబ్జా చేస్తున్నారని ముదిరాజులు అన్నారు. కీసర గ్రామంలో గల కీసరగుట్ట రోడ్డులో సర్వేనెంబర్ 9 లో ముత్తాతల కాలంలో దాదాపు 100 ల సంవత్సరాల పైన ముదిరాజుల స్మశాన వాటిక కోసం 10 గుంటలు స్థలాన్ని కేటాయించారని,ఇప్పుడు కొందరు ఆ స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తున్నారని పేర్కొన్నారు.ఇక్కడున్న స్మశాన వాటికలో గోరీలను సైతం తవ్వేస్తున్నారని తెలిపారు. స్మశాన వాటికకు సంబంధించిన ఆనవాళ్లు కనిపించకుండా బ్లాక్ పరదలు కట్టి, స్మశాన వాటికకు వెళ్లకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి ముదిరాజ్ కులస్తులకు చెందిన స్మశాన వాటికను కాపాడడాలని కోరారు. ఓ కొడుకు ఆవేదన : నాయకపు శ్రీనివాస్ మాట్లాడుతూ తన నాన్నని చూడలేదని,తనకు ఊహ రాకముందే చనిపోయాడని వారి తాత నానమ్మ లు తెలిపారన్నారు.మా నాన్నమిధ ప్రేమతో అప్పుడప్పుడు స్మశానవాటికకి వచ్చి గోరిని శుభ్రపరిచి వెళ్తుంటానని,కానీ ఇప్పుడు వచ్చి చుస్తే అక్కడ గోరి లేదని కన్నీరు పెట్టాడు.నాన్నమిధ ఉన్న ప్రేమ అంతులేనిదని ,ఈరోజు మా నాన్నకు గుర్తుగా ఇక్కడ అనవాళ్ళుకూడా లేకుండా చేశారన్నారు.స్మశాన వాటికని కాపాడాలని కోరారు.స్మశానవాటికలో తమ విలువైన మధురమైన మరువలేని ఎన్నో జ్ఞాపకాలతో,దుఃఖంతో ఉండే స్మశాన వాటికని కూల్చేయాలని చూస్తున్నారని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

## అధిక పురుగు మందుల వాడకం, కలుషితమవుతున్న కూరగాయలు-ఆందోళన వ్యక్తం చేస్తున్న శాస్త్రవేత్తలు



**తూప్రాన్ జులై 16 (మన వార్తా ప్రతినిధి ఆంజనేయులు గౌడ్)** తూప్రాన్ మండలం గుండ్రెడ్డిపల్లి రైతు వేదికలో బుధవారం నర్సంపల్లి, కోనాయిపల్లి పి.బి గ్రామాల రైతులకు జీడిమెట్ల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో ఉద్యాన పంటల సాగుపై రైతులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఉద్యాన విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు డాక్టర్ లావణ్య, శ్రీనివాస్, సుబ్బారావు, ప్రసాద్, జలంధర్ లు కూరగాయల పంటల సాగుపై సంపూర్ణ అవగాహన కల్పించారు. కూరగాయల పంట సాగులో రైతులు అధిక మొత్తంలో క్రిమిసంహారక మందులు వాడడం వలన అవి కలుషితమై మానవ ఆరోగ్యాలపై ప్రభావం చూపుతున్నాయన్నారు. కుటుంబ సభ్యుల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని సేంద్రియ పద్ధతుల ద్వారా కూరగాయలు పండించాలని శాస్త్రవేత్తలు సూచించారు. మార్కెట్లోకి నూతనంగా వచ్చిన ఎరువులపై రైతులకు అవగాహన కల్పించారు. ఉద్యాన శాఖ ద్వారా ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తూప్రాన్ మండలం ఉద్యాన శాఖ అధికారి రచన కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముస్లిం సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా జర్నలిస్టు యూనియన్ నాయకుల సన్మానం



**జగిత్యాల,జూలై 16,(మనవార్త ప్రతినిధి సాకేత)**
జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇటీవల ఎన్నికల్లో గెలిచిన జిల్లా జర్నలిస్టు యూనియన్ కార్యవర్గాన్ని జగిత్యాల ముస్లిం సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ బారి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నాలుగవ స్తంభంగా మీడియా ఉందని, మీడియాలో వచ్చిన కథనాలతో సమాజంలో ఎన్నో సమస్యలు పరిష్కారం అయ్యాయని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు చీటీ శ్రీనివాసరావు మాట్లాడుతూ నిస్వార్థంగా సేవ చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మీడియా సభ్యులను గుర్తించి తమకు సన్మానం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి, ఉపాధ్యక్షులు హరికృష్ణ, హైదర్ ఆలి సహాయ కార్యదర్శులు చంద్రశేఖర్, నరేష్, కార్యవర్గ సభ్యులు మనోజ్, సాకేత, జమీర్ అలీ, శమ్ము గౌస్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర కమిటీ ఇతర నాయకులు ఖాజా లియాఖాత్ అలీ మోసిన్ ,మహ్మద్ సాజిద్, పట్టువారి, మహ్మద్ ఇర్ఫాన్ ఇబ్రహీం, ఆదిల్ పటేల్, ఖాజా అఖిల్ ఉద్దీన్ జావేద్, డాక్టర్ అయూబ్ ఖాన్, పట్టువారి షకీల్, షిరాజ్ అమీన్ అడ్వకేట్, మక్సర్ అలీ నిహాల్, మహ్మద్ తాహిర్ పాల్గొన్నారు

## పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్....



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 16 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజపేట మండలం పిట్టలగూడెం గ్రామంలో సీసీ రోడ్లు , సోమారం గ్రామంలో ఎస్సి కమ్యూనిటిహల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన , బొందుగుల గ్రామంలో సిసి రోడ్డు పనులకు శంకుస్థాన , పారుపల్లి గ్రామంలో కురుమ సంఘం భవనం , పాఠశాల ప్రహారిగోడ , సీసీ రోడ్డు , కుర్రారం గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం , పాఠశాల ప్రహారి గోడ , సీసీ రోడ్డు , జాల గ్రామంలో వాటర్ ప్లాంట్ , కొత్తజాల గ్రామంలో సిసి రోడ్లు , సింగారం గ్రామంలో సిసి రోడ్లు , మల్లగూడెం అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన , పాముకుంట గ్రామంలో పాఠశాల ప్రహారీ గోడ ఇలా మండల వ్యాప్తంగా వాళ్ళు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య. ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ భూమిని నిరుపేదలకు పంచుతం...



**-మొలంగూర్ లో తహసిల్దార్ క్షేత్రస్థాయి పరిశీలన..**
**శంకరపట్నం:జూలై16(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకొని నిరుపేదలకు పంచుతామని రెవెన్యూ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం నోటీసులు అందించి చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ కే,సురేఖ అన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో 703 ప్రభుత్వ భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించి మాట్లాడారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సురేఖ మాట్లాడుతూ,, తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ మోరె గణేష్ జిల్లా కలెక్టర్ కు మొలంగూర్ లో ప్రభుత్వ భూమి703 సర్వే నంబర్లు ఆక్రమణకు గురైందని భూ పోరాటం చేస్తూ ఫిర్యాదులు చేయగా గణేష్ ఫిర్యాదు మేరకు మొలంగూర్ గ్రామంలో గతంలో రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించి హద్దులు నిర్ణయించినారని గణేష్ ఫిర్యాదు మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసినట్లు వెల్లడించారు. రెవెన్యూ శాఖ పరంగా పంచాయతీరాజ్ శాఖ పరంగా ఆక్రమణదారులకు నోటీసులు అందజేసి ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనము చేసుకొని మొలంగూర్ గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం శాఖ పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సురేఖ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ బాలకిషన్,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,కారోబార్ దాసరి మొగిలయ్య, తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ మోరె గణేష్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌లో భారీ చేరికల జోరు..



**-120 మంది బి.ఆర్.ఎస్ నాయకులు మనస్ఫూర్తిగా కాంగ్రెస్‌లో చేరిక..**
**ఇల్లంతకుంట జులై 16 (మన వార్త ప్రతినిధి):**
భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరిన ఇల్లంతకుంట మండలంలోని తిప్పాపూర్,గాలిపల్లి,జవారిపేట గ్రామాల నుండి తాజా మాజీ సర్పంచులు,ఉప సర్పంచ్ లతో పాటు పెద్ద ఎత్తున 120 మంది బి.ఆర్.ఎస్ నాయకులు. బుధవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజా భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి మనస్ఫూర్తిగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో తిప్పాపూర్ గ్రామ మాజీ సర్పంచులు దమ్మని లక్ష్మి-లక్ష్మణ్,బొల్లవేణి మంజుల-రమేశ్,గాలిపెల్లి మాజీ సర్పంచులు అరుకుటి విజయలక్ష్మి-మల్లేశం,న్యాత పోచయ్య, జవారిపేట మాజీ సర్పంచ్ పల్లె శ్రీలత-రాజశేఖర్,ఉప సర్పంచ్ కొడుముంజ తిరుపతి,గాలిపల్లి ఉపసర్పంచ్ కాలువ దామోదర్,ఆ పార్టీ నాయకులు అయ్యన్నగారి భగవాన్ రెడ్డి,నర్సింహారెడ్డి,దండి మల్లేశం,దశనం ఆంజనేయులు,జవారిపేట నుంచి పల్లె ప్రణయ్ కుమార్,బెజ్జంకి రమేశ్,జేరిపోతుల పౌలు,బెజ్జంకి తిరుపతి,సిరవేణి మహేశ్,బి.యాది మల్లయ్య,ఏగుర్ల నర్సయ్య,ఏగుర్ల బాలయ్య,దమ్మని రాజు,దమ్మని అభినవ్,జేరిపోతుల కిషన్,అబ్బసాని మల్లయ్య,కొడిముంజ సత్తయ్య,సాంబ మంజుల,బొల్లవేణి నర్సయ్య తదితరులు ఉన్నారు. (ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..నిరుపేదల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కష్టపడాలని ఆయన సూచించారు,పార్టీ బలోపేతానికి ఎవరు కష్టపడి పని చేస్తారో వారికి తగిన గౌరవం లభిస్తుందన్నారు. )పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై పార్టీలో మనస్ఫూర్తిగా చేరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీపీలు ఉట్కూరి రమణారెడ్డి,గుడిసె ఐలయ్య,రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి పాశం రాజేందర్ రెడ్డి,మాజీ ప్యాక్స్ చైర్మన్ ఐ రెడ్డి మహేందర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి సంజీవ్,మానకొండూర్ నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుల వెంకటి,సినియర్ నాయకులు చిట్టి ఆనంద రెడ్డి,మండల మహిళా అధ్యక్షురాలు వెలిశాల జ్యోతి,మాజీ ఎంపిటిసి తీగల పుష్పలత-నాగయ్య,బెజ్జంకి తిరుపతి,మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల పట్టణంలో పోలీసుల స్పెషల్ డ్రైవ్



**జగిత్యాల ,జులై 16 (మనవార్త ప్రతినిధి సాకేత)** జగిత్యాల పట్టణంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు,డీఎస్పీ రఘుచందర్ సూచనలతో శుక్రవారం రోజున పట్టణంలో టౌన్ సిఐ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్సై మల్లేశం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.నెంబర్ ప్లేట్ సరిగ్గా లేకున్నా, బండి పత్రాలు సరిగ్గా లేని 70 వాహనాలను గుర్తించి, వాటిని సీజ్ చేసి వారికి చలాన్లు విధిస్తూ వాహనదారులకు నెంబర్ ప్లేట్ కచ్చితంగా అమర్చుకోవాలని కౌన్సిలింగ్ నిర్వహించారు.ఇకపైన జగిత్యాలలో వాహనదారులందరూ నెంబర్ ప్లేట్లు సరిగా ఉండే విధంగా చూసుకుంటూ ట్రాఫిక్ రూల్స్ ని క్రమం తప్పకుండా పాటించాలని పేర్కొనడం జరిగింది.ట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీపీలు ఉట్కూరి రమణారెడ్డి,గుడిసె ఐలయ్య,రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి పాశం రాజేందర్ రెడ్డి,మాజీ ప్యాక్స్ చైర్మన్ ఐ రెడ్డి మహేందర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి సంజీవ్,మానకొండూర్ నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుల వెంకటి,సినియర్ నాయకులు చిట్టి ఆనంద రెడ్డి,మండల మహిళా అధ్యక్షురాలు వెలిశాల జ్యోతి,మాజీ ఎంపిటిసి తీగల పుష్పలత-నాగయ్య,బెజ్జంకి తిరుపతి,మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో మాపార్టీ అభ్యర్థులకు అవకాశం ఇవ్వండి



**-ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కు వినతిపత్రం అందజేసిన టీజేఎస్ నాయకులు...**

**శంకరపట్నం:జూలై15(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టీజేఎస్ బలంగా ఉన్న స్థానాల్లో టికెట్లు కేటాయించాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ని తెలంగాణ జనసమితి నాయకులు కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు.గత రాచరిక పాలనను గద్దెదింపడంతో పాటు ప్రజా ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ ద్వారా ఏర్పాటు చేయడం కోసం ప్రొఫెసర్ కోదండరాం కృషి చేశారని టీజేఎస్ నాయకులు గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలబడడానికి తెలంగాన జన సమితి పార్టీకి శాసనసభ ఎన్నికల్లో కానీ పార్లమెంట్ ఎన్నికల్లో కానీ ఎటువంటి ప్రాతినిథ్యం లేకపోయినప్పటికి తెలంగాణ రాష్ట్రానికి పట్టిన బీఆర్ఎస్ దుర్మార్గపు పాలన ఓడిపోవాలని ప్రొఫెసర్ కోదండరాం కాగ్రెస్ పార్టీ మద్దుతుగా నిలబడడం జరిగిందని అన్నారు.సంస్థగతంగా తెలంగాణ జన సమితి బలంగా ఉన్నప్పటికినీ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ వ్యతిరేక ఓటు బ్యాంకు చీలకూడదన్న ఉద్దేశంతో శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.అయితే రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ కు తెలంగాణ జన సమితి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయడం జరిగింది.ఈతరుణంలో రాబోయె స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ జన సమితి కార్యకర్తలను గెలిపించాల్సిన బాధ్యత ప్రొఫెసర్ కోదండరాంతో పాటు కాంగ్రెస్ పార్టీపై కూడా ఉందని టీజేఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమలో జిల్లా అధ్యక్షులు మోరే గణేష్, యువజన సమితి జిల్లా అధ్యక్షులు అరికిల్ల భానుచందర్,జిల్లా ఉపాధ్యక్షులు కర్రే సతీష్ యాదవ్ జిల్లా అధికార ప్రతినిధి భాను,శంకరపట్నం మండల అధ్యక్షులు నెలవేణి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీ మాందాపూర్ ప్రాథమిక పాఠశాలలో నాగుపాము హల్ చల్...



**-బుసలు కొట్టడంతో గమనించి భయాందోళనకు గురైన విద్యార్థులు...**

**చిన్న శంకరంపేట**

**జూలై 16(మన వార్త ప్రతినిధి నరేందర్)** చిన్న శంకరంపేట మండలం టీ మాందాపూర్ ప్రభుత్వ ప్రాథమికొన్నత పాఠశాలలో నాగుపాము హల్ చల్ చేసింది బుధవారం ఉదయం పాఠశాలలో ప్రార్థన ముగించుకున్న విద్యార్థులు తరగతి గదిలోకి చేరుకున్నారు అదే సమయంలో పాఠశాల ఉపాధ్యాయులు అశోక్ హాజరు తీసుకొని బోధన మొదలుపెట్టారు, తరగతి గదిలోకి నాగుపాము ఎలా వచ్చిందో బుసలు కొట్టడంతో విద్యార్థులు గమనించారు దీంతో భయభ్రాంతులకు గురై విద్యార్థులు ఒక్కసారిగా బయటకు పరుగులు తీశారు, ఉపాధ్యాయుడు అశోక్ ఇతర ఉపాధ్యాయులకు సమాచారం అందించారు విద్యార్థులను తరగతి గది నుంచి బయటకు పంపించేసి నాగుపామును చంపేశారు దీంతో విద్యార్థులు ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు.

# కొల్గూర్ గ్రామ నాయకులు బీజేపీలో చేరిక



**గజ్వేల్ జూలై 16, (మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో బుధవారం జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో కొల్గుర్ గ్రామానికి చెందిన సర్పంచ్ స్వర్గీయ మల్లం రాజు సతీమణి మల్లం సుమతి ,ఉప సర్పంచ్ మల్లేష్ గౌడ్ మాజీ ఎంపీటీసీ సభ్యుడు సత్తయ్య గౌడ్ గజ్వేల్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో దాదాపు 100మంది ఇతర పార్టీల నుండిమెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు వారికి బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల విషయమై ఇందిరమ్మ ఇండ్లకు 60 గజాలు మాత్రమే ఉండాలి, పైన ఇంకో ఇల్లు కట్టకూడదు అన్నది కాంగ్రెస్ పార్టీ విధానం కానీ బీజేపీ పార్టీ దీనిని వ్యతిరేకిస్తోంది. ఇళ్ల కోసం కేంద్ర బీజేపీ ప్రభుత్వం డబ్బులు ఇస్తోంది కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కేవలం తమ పార్టీకి చెందినవారికే మంజూరు చేస్తోంది అని విమర్శించారు.బీ ఆర్ ఎస్ పై విమర్శలు గజ్వేల్‌కు రైల్వే స్టేషన్ నిర్మాణానికి రాష్ట్ర బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ రూపాయి ఖర్చు పెట్టలేదు. కేంద్ర బీజేపీ ప్రభుత్వమే మొత్తం నిధులను సమకూర్చింది అలాగే సిద్దిపేట, గజ్వేల్ పట్టణాల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి కూడా నరేంద్ర మోదీ ప్రభుత్వమే నిధులు మంజూరు చేసింది అని చెప్పారు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మార్పును కోరిన విధంగా, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా అదే మార్పు కోసం ఉవ్విళ్లూరుతున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు భైరి శంకర్ ముదిరాజ్, బిజెపి సీనియర్ నాయకులు యేల్లు రాంరెడ్డి, నలగామ శ్రీనివాస్ ఎరుపుల వెంకటరమణ, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగం సత్తయ్య, మాజీ సర్పంచ్ నత్తి మల్లేశం, బిజెపి గజ్వేల్ అసెంబ్లీ సాయిబాబా గజ్వేల్ పట్టణ మండల అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, వివిధ మండలాల అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్ సంపత్ రెడ్డి తిరుపతిరెడ్డి వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆస్తిని అక్రమంగా వాడుకుంటున్నవారిపై చర్య తీసుకోవాలి



**-తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించిన బీజేపీ నాయకులు...**

**శంకరపట్నం:జూలై15(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో పాపయ్య పల్లె రోడ్డులో నిర్మించిన సెర్ఫ్ ధాన్యం నిల్వ గోదామును అక్రమంగా వాడుకుంటున్నవారిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ డిమాండ్ చేశారు.శంకరపట్నం మండలం తహసిల్దార్ సురేఖకు బీజేపీ ఆద్వర్యంలో వినతిపత్రం ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ,, మహాత్మా గాంధీ ఉపాధి హామీ నిధుల ద్వారా నిర్మించిన సెర్ఫ్ ధాన్యం గోదామును గత పది సంవత్సరాలుగా ఎలాంటి కిరాయి చెల్లించకుండా రైస్ మిల్లు యజమానులు వాడుకుంటున్నారని వెంటనే విచారణ జరిపి తగు చర్యలు తీసుకోని వారి నుండి వాడుకున్న కాలానికి కిరాయి వసూలు చేయాలని ప్రస్తుతం వాడుకునే కాలానికి టెండర్ వేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దొంగల రాములు,పలకల రాజిరెడ్డి, జంగ జైపాల్,కనకం సాగర్, రాసమల్ల శ్రీనివాస్,కోయడ కుమార్ యాదవ్,చెర్ల శ్రీనివాస్,బిజిలి సారయ్య, ఎలుక పెల్లి సంపత్, దాసరి సంపత్,వడ్లకొండ రాజేందర్, గూళ్ళ రాజు,బొజ్జ సాయి ప్రకాష్,రంజీత్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ రహీల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



**వాజేడు జులై 16 మనవార్త** వాజేడు మండలంలోని పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోనీ పేరూరు గ్రామపంచాయతీ చినగొల్లగూడెం గ్రామంలో డాక్టర్ రాహిల్ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు.గ్రామంలోని పరిసరాలు,రోడ్డు ప్రక్కన తాటి పండ్లు పడిపోయి దుర్గంధ వాసనతో ఉన్న విషయాన్ని డాక్టర్ గమనించి దీనివలన ఈగలు పెరిగి వాంతులు విరోచనాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని గ్రామస్తులకు వివరించి,సంబంధింత గ్రామపంచాయతీ వారికీ విషయాన్ని తెలియజేశారు.38 మందికి పరీక్ష చేయగా ఒకరికి జ్వరము,మలేరియా నిర్ధారణ కాలేదు.జలుబు దగ్గు తో నలుగురు బాధపడుతూ ఉండటంతో పరీక్ష చేసి చికిత్స చేశారు.డెంగ్యూ,మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షించుకొనుటకు దోమతెరలు వాడాలని,దోమలు కుట్టకుండా చూసుకోవాలని,వైరస్ వల్ల విష జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి అరగంటకు ఒకసారి చేతులు పరిశుభ్రంగా చేసుకుంటూ కాచి చల్లార్చిన నీళ్ళు త్రాగుకుంటూ వేడివేడి ఆరు పదార్థాలు తీసుకోవాలని తెలియజేశారు.ఈగల తీవ్రత పెరిగితే టైఫాయిడ్,ఆహారం కలుషితమవడం వలన విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందని తెలియజేశారు.వైద్య శిబిరంలో ఎచ్ఈఓ వేణుగోపాలకృష్ణ,ఎచ్ ఏ శ్రీను, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సొంత ప్రయోజనాల కోసమే పార్టీ వీడిన మాజీ జెడ్పిటిసి పంజా




**నిజాంపేట జూలై 16**

**మన వార్త (ప్రతినిధి నరేందర్)** బీసీ నినాదంతో భారతీయ జనతా పార్టీకి పంజా విజయ్ కుమార్ రాజీనామా చేయడం సిగ్గుచేటు అని నిజాంపేట మండల బిజెపి అధ్యక్షుడు చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీ బిడ్డవైన విజయ్ కుమార్ పార్టీలోకి వచ్చిన మూడు నెలలలోనే భారతీయ జనతా పార్టీ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఇచ్చినప్పుడు బీసీలు యాదికి రాలేదా అని ప్రశ్నించారు. పార్టీలో 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న సీనియర్ కార్యకర్తలను వదిలేసి పార్టీ నీకు టికెట్ ఇచ్చింది మర్చిపోయావా అని అన్నారు, భారతీయ జనతా పార్టీ అన్ని వర్గాల వారికి సముచిత న్యాయం చేసి దేశంలో అగ్రగామిగా నిలిచిందని బిజెపి పార్టీని వీడినంత మాత్రాన పార్టీకి ఒరిగేది ఏమీ లేదన్నారు. నీ సొంత ప్రయోజనాల కోసం పార్టీని వీడినంత మాత్రాన పార్టీకి ఎలాంటి నష్టం వాటిల్లదని భారతీయ జనతా పార్టీలో పార్టీ కోసం పార్టీ ప్రతిష్ట కోసం పనిచేసే కార్యకర్తలు ఉంటారనీ పార్టీకి ద్రోహం చేసే నాయకులు పార్టీని వీడడ మే ఉత్తమం అన్నారు.ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికలలో సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు తో ములకాత్ కావడం మాకు తెలవదా అని అన్నారు. బిజెపి పార్టీలో పంజా విజయ్ కుమార్ ఉన్నంతవరకు పార్టీకి నష్టమే జరిగింది గానీ లాభం జరగలేదన్నారు. బిజెపి పార్టీ వీడినంతమాత్రాన బిజెపి పార్టీకి ఒరిగేదేమీ లేదు అని నీలాంటి నాయకులు ఉండడం పార్టీని శని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, రామంపేట మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, పట్టణ అధ్యక్షుడుఅవినాష్ గౌడ్,బీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్,మండల ప్రధాన కార్యదర్శిలు నరేష్,శ్రీకాంత్,బిజెపినాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన ఎస్ఐ కాశీనాథ్



**జహీరాబాద్, జులై 16 (మన వార్త):** భారత రాజ్యాంగ చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని జహీరాబాద్ గ్రామీణ ఎస్ఐ యం కాశీనాథ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక సంఘం పరిది రంజోల్ లో గల శ్రీ సంగమేశ్వర పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ఐ కాశీనాథ్ విద్యార్థులకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచి ఉన్న విద్యాహక్కు చట్టం ఆర్టికల్ 21 ఏ ద్వారా మనం ఇంత స్వేచ్ఛగా విద్యను అభ్యసించ గలుగుతున్నామని ఎస్ఐ అన్నారు. ప్రభుత్వం విద్యాలయాల్లో ఉచిత విద్యను అందిస్తూ, అనేక ఉచిత సౌకర్యాలు కల్పిస్తున్నారు అంటే అది విద్యా హక్కు చట్టం ద్వారానే అని పేర్కొన్నారు. విద్యార్థులకు సైబర్ అవేర్నెస్, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్-2006, ది తెలంగాణ ప్రివిషన్ ఆఫ్ ర్యాగింగ్ యాక్ట్-1997, రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్-2009, చైల్డ్ లేబర్ యాక్ట్-2016, పీఓసీఎస్ఓ అక్ట్-2012 మరియు మోటార్ వెహికల్ యాక్ట్ లాంటి చట్టాల పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు సుమారు 150 మంది పాల్గొన్నారు.

# మంచి ఆరోగ్యానికి పోషకాహారం తీసుకోవాలి




**-హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్...**

**-హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో టీబీ పేషంట్లకు న్యూట్రిషియన్ కిట్లను పంపిణీ చేసిన కలెక్టర్...**

**హనుమకొండ జులై 16(మనవార్త ప్రతినిధి):**క్షయ వ్యాధిగ్రస్తులు చికిత్స సమయంలో పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మనుస్ హెల్పింగ్ హ్యాండ్ ఫర్ ఆర్ఫన్ చిల్డ్రన్ సంస్థ వారి సహకారంతో 20 న్యూట్రిషియన్ కిట్లను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా టీబీ పేషంట్ల కు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి తో బాధపడే వారు సమయానుకూలం మందులను వేసుకోవాలని, అలాగే చక్కటి పోషక విలువలతో కూడినటువంటి ఆహారం తీసుకోవడం వల్ల క్షయ వ్యాధి నుండి త్వరగా కోలుకుంటారని అన్నారు.అలాగే స్వచ్ఛంద సంస్థలు,కార్పొరేట్ సంస్థలు క్షయ వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకోవడానికి ముందుకు రావాలని వారికి చికిత్స సమయంలో పోషణ సహకారంను అందించినట్లయితే సమాజంలో క్షయ వ్యాధిని నియంత్రించడం సాధ్యమవుతుందన్నారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ క్షయ వ్యాధి లేని సమాజాన్ని నిర్మించాలని దానికి అందరి సహకారం అవసరమని ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ హిమబిందు,మాస్ మీడియా అధికారి అశోక్,ప్రసన్నకుమార్, మనుస్ హెల్పింగ్ హ్యాండ్ ఫర్ ఆర్ఫన్ చిల్డ్రన్ సంస్థ మహేష్,జిల్లా టిబి కోఆర్డినేటర్లు సుష్మ ,నగేష్, సూపర్వైజర్ విజయ్ హెల్త్ విజిటర్ అంజమ్మ సునీత,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ పంట సాగుతో అధిక లాభాలు



**-హానుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్...**

**-వేలేరు మండలం గుండ్ల సాగర్ గ్రామంలో ఆయిల్ పామ్ పంట మొదటి కోత -ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్...**

**హానుమకొండ జిల్లా జులై 16(మనవార్త ప్రతినిధి):**ఆయిల్ పామ్ పంట సాగుతో అధిక లాభాలు ఉన్నాయని, రైతులు ఈ పంటను సాగు చేసేందుకు ముందుకు రావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు. బుధవారం హనుమకొండ జిల్లా వేలేరు మండలం గుండ్ల సాగర్ గ్రామంలో 12 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్న మంద సారంగపాణి అనే రైతు తన పంట క్షేత్రంలో ఆయిల్ పామ్ గెలల మొదటి కోత కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, అధికారులు,స్థానిక రైతుల సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంటకు ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని పేర్కొన్నారు.మిగతా పంటల కంటే ఆయిల్ పామ్ పంటకు రైతులకు మంచి గిట్టుబాటు అయ్యే ఆదాయం లభిస్తుందన్నారు.వరి, ఇతర పంటలకు ప్రత్యామ్నాయంగా తక్కువ ఖర్చుతో ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తూ అధిక ఆదాయాన్ని పొందవచ్చు అని తెలిపారు.ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహకాలు ఉన్నాయని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ పంట సాగుతో స్థిరమైన ఆదాయం రైతులకు లభిస్తుందన్నారు.అకాల వర్షాలు వడగండ్లు, కోతుల బెడద,పందుల బెడద ఈ పంటపై ప్రభావం చూపదని పేర్కొన్నారు.ఆయిల్ పామ్ పంట సాగు చేస్తున్న రైతులను ఆదర్శంగా తీసుకొని మిగతా రైతులు ఆ పంట సాగు దిశగా ముందుకు సాగాలన్నారు. వరి సాగులో నీటి వినియోగం ఎక్కువ అని,అదే ఆయిల్ పామ్ పంట సాగులో నీటి వాడకం తక్కువగా ఉంటుందన్నారు.అధిక విస్తీర్ణంలోఆయిల్ పామ్ పంటను సాగు చేసిన రైతు మంద సారంగపాణిని కలెక్టర్ అభినందించారు.ఈ సందర్భంగా ఆయిల్ పామ్ గెలల కోత కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కొబ్బరికాయను కొట్టి ప్రారంభించారు.పంట కోతను పరిశీలించారు.ఆయిల్ పామ్ పంటను సాగుచేసిన రైతు మంద సారంగపాణి కి కలెక్టర్ చేతుల మీదుగా చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల ఉద్యాన శాఖ అధికారులు అనసూయ,శ్రీనివాసరావు,జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, హనుమకొండ డివిజన్ ఉద్యాన శాఖ అధికారి సుస్మిత,కే ఎన్ బయోసైన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ జిల్లా మేనేజర్ రంజిత్ కుమార్,తహసిల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్,వ్యవసాయ అధికారులు,వేలేరు, ధర్మసాగర్ భీమదేవరపల్లి,హసన్ పర్తి,ఐనవోలు,కాజీపేట, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాలకు చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం



**జులై 16.కల్వకుర్తి మన వార్తా ప్రతినిధి**

కల్వకుర్తి పట్టణంలో సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వర్గీయ కుడుముల భాస్కర్ రెడ్డి స్మారకార్థంగా ఏర్పాటు చేసిన స్కూల్ బ్యాగులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి లయన్స్ క్లబ్ గౌరవ అధ్యక్షులు దామోదర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం హాజరై, విద్యార్థులకు ఉచితంగా బ్యాగులను అందజేశారు.వారుమాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు గోవర్ధన్ రెడ్డి, నిర్మల,సంపత్,పర్వతాలు,లింగయ్య,రాజేందర్,పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలలో విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వం



**-మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రజనీ కుమార్...**

**హసన్ పర్తి జూలై16 (మనవార్త ప్రతినిధి):**ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయక పోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని హసన్ పర్తి మండల బీఆర్ఎస్ అధ్యక్షులు బండి రజనీ కుమార్ అన్నారు.వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్పార్టీ ఇంచార్జి,మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు ఆదేశాల మేరకు బుధవారం బండి రజినికుమార్ అధ్యక్షతన మండలంలోని మడిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ మండల స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జి కందుకూరి చంద్రమోహన్,గ్రామ ఇంచార్జి అటికెం రవీందర్ గౌడ్,బొల్లేవేణి రాజుల మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నో మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చినతరువాత ఏ ఒక్క హామీని ఆచరణలో పెట్టలేదని విమర్శించారు.మండలంలో పార్టీ పటిష్టంగా ఉందని,పార్టీకి విధేయులుగా కష్టకాలంలో పని చేసిన నాయకులను జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచులు గా గెలిపించాలని పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు బుర్ర రాజు గౌడ్,మాజీ ఉప సర్పంచ్ బుర్ర రంజిత్ గౌడ్, ఇంద్రయ్య,పార్టీ సీనియర్ నాయకులు కంకట ఎల్లయ్య, చందర్,అనిల్,నవీన్,నరేష్, బాలరాజు,యూత్ నాయకులు బుర్ర మహేష్ గౌడ్,చిర్ర ప్రకాష్, సాయి,రంజిత్,సురేష్,రాజు, రామ్ కుమార్,ఆసిఫ్,శ్రవణ్, నితీష్,సునీల్ లడ్డు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ప్రజలకు న్యాయం అందించాలి



**-వరంగల్ సి పి సన్ ప్రీత్ సింగ్..**

**హనుమకొండ జులై 16(మనవార్త ప్రతినిధి):**పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు పోలీస్ అధికారులు పారదర్శకంగా న్యాయం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ కాజీపేట పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం కాజీపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు స్టేషన్ ఇన్స్పెక్టర్ సుధాకర్‌రెడ్డి పూలమొక్కను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు.పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని సీపీ పేర్కొన్నారు.ఈ తనిఖీల్లో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా,కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి,కాజీపేట ఎస్.ఐలు నవీన్‌కుమార్,లవణ్‌కుమార్,శివ పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ శ్రీ.గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు షీ.టీం.పోక్సో చట్టం పై అవగాహన సందస్సు




**లిజులై 16 మనవార్త ప్రతినిధి.**

హ్యూమన్ ట్రాఫికింగ్ ఇంచార్జి సీఐ శంకర్ ఆధ్వర్యంలో తిమ్మాజీపేట్ మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హ్యూమన్ ట్రాఫికింగ్ మరియు షీ టీం ,పోక్సో చట్టం గురుంచి అవగాహన సదస్సు నిర్వహించారు.నేడు మహిళలు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుంటు భవిష్యత్తు పై కోటి ఆశలతో అన్ని రంగాలలో కి ప్రవేశిస్తున్నరు. అదే సమయంలో ఇంటా బయట వారిపై నేరాలు పెరిగిపోతున్నాయి, మహిళ సాధికారతకు కిడ్నపింగ్ మరియు రేప్ లు, ఈవ్ టీజింగ్ అనేవి ప్రధాన అవరోధాలు అవుతున్నాయి. స్త్రీ యొక్క ఆత్మ విశ్వాసాన్ని దెబ్బ తిస్తున్నాయి, వీటన్నింటికి జాగ్రత్తగా ఎదుర్కొని ధైర్యంగా ఉండాలే తప్ప అధైర్య పడవొద్దని, జిల్లాలో హ్యూమన్ ట్రాఫికింగ్ కూడా పనిచేస్తుంది అని సీఐ శంకర్ వివరించారు,సమాజం లో మహిళల శరీర అకృత్యాలు పై అస్లిల అసభ్య కర వాక్యాలు చేస్తూ వికృత ఆనందం పొందే వారు ఎక్కువై పోయారు, మహిళల గౌరవానికి ఉద్దేశపూర్వకంగా భంగం కలిగించే మాటలేవైన లైంగిక వేధింపుల కిందకే వస్తాయి, పని ప్రదేశాలలో, బస్,ఆటో ప్రయాణం లో మహిళలపై వేధింపులు జరుగుతున్నాయి, ఇలా ఎక్కడి కక్కడ పాఠశాలలో , కళాశాలలో, పనిచేసే ప్రదేశాలలో కీచకులు తిష్ట వేసి ఆడపిల్లని కాల్చుకు తింటున్నారు, మహిళల పై మానసికంగా కానీ శారీరకంగా కానీ దాడులకు పాల్పడితే మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి పిర్యాదు చేయాలి మీ వివరాలు గోప్యంగాఉంచబడతాయి,దాడి కి పాల్పడిన వారిపై కఠిన మైన చర్యలు ఉంటాయి, ఈ మధ్య సామాజిక మాధ్యమాల ద్వారా విద్యార్థులు ఎక్కువగా తమ సమయాన్ని వృధా చేసుకోవడమే కాకుండా అపరిచిత వ్యక్తుల ద్వారా మోస పోతున్నారు. కావున సామాజిక మాధ్యమాల పట్ల జాగ్రత్తగా ఉండాలి.ప్రత్యేకంగా ప్రధానకూడలిలో, చౌరస్తాలలో మండల, జిల్లా ప్రధాన కేంద్రాలలో షీ టీం పనిచేస్తుంది అని బాధితులు 100 లేదా 8712657676 నెంబర్ కు ఫోన్ చేసి మీ యొక్క సమస్యలు తెలపాలని జిల్లా షీ టీం ఇంచార్జి విజయ లక్ష్మి వివరించారు.మరియు భరోసా కేంద్రం కో ఆర్డినేటర్ శ్రీలత భరోసా సేవలు, పోక్ సో చట్టం గురుంచి వివరించారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూ ఎస్ ఐ రమాదేవి, సి.సి.ఎస్.హెచ్ సి. శేఖర్ గౌడ్,స్కూల్ ఎంఈఓ జిహెచ్ఎం సత్యనారాయణ శెట్టి, షీ టీం హెచ్. సి. వెంకటయ్య, ఉపాధ్యాయిని ఉపద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లింగసాని పల్లి గ్రామ హనుమాన్ దేవాలయానికి సిమెంట్ అందజేసిన



**-ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు- ఉప్పల వెంకటేష్‌లి...**

కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మండలంలోని లింగసాని పల్లి గ్రామ హనుమాన్ దేవాలయం పునర్నిర్మాణంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ని గ్రామ పెద్దలు మరియు ఆలయ కమిటీ సభ్యులు ఆలయ నిర్మాణానికి సహకరించమని కోరగా తన వంతుగా సిమెంట్ ని అందజేస్తానని తెలియజేసి, ఆలయ నిర్మాణానికి సిమెంట్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో లింగస్వామి పల్లి గ్రామ పెద్దలు రాములు,కిరణ్, శేఖర్ రెడ్డి పరశురాములు,భీమయ్య,సత్యం,శ్రీను, శంకర్ ,వెంకట్ రెడ్డి, వెంకటేశ్వరావు, రొడ్డ వెంకటేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దసరా వరకు ఉప్పల్ ఫ్లైఓవర్ ను అందుబాటులోకి తెస్తాం - మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జులై 16, మనవార్త.**

ఉప్పల్ ఫ్లైఓవర్ పై ప్రత్యేక శ్రద్ధ నిర్వహిస్తున్నామని,ఆర్థిక వనరులతో ఫ్లైఓవర్ నిర్మాణంలో గత ప్రభుత్వంలో ఆలస్యం చేసింది. తమ ప్రభుత్వ హయాంలో శరవేగంగా ఉప్పల్ ఫ్లైఓవర్ పనులు జరుగుతున్నాయనిరాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నారపల్లి వరకు 8 కిలోమీటర్ల మేరకు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పనులను స్థానిక ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, యాదగిరిగుట్ట భువనగిరి వరంగల్ హైవేపై దాదాపు 8 సంవత్సరాల క్రితం ప్రారంభించిన ఫ్లైఓవర్ పనులు ఆర్థిక వణరులు, ఇతర కారణాల వల్ల తీవ్ర జాప్యం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం రాగానే ఫ్లైఓవర్ పై ప్రత్యేక దృష్టి సారించి కేంద్ర మంత్రి నితిన్ ఘట్కారితో సైతం చర్చలు జరిపి పనుల్లో వేగం పెంచామన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మొన్నటి వరకు పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ను సైతం మార్చి కొత్తవారికి పనులు అప్పగించామని,ప్రత్యేక శ్రద్ధతో పనుల్లో వేగాన్ని పెంచి త్వరిత గతిన పనులు పూర్తి చేస్తామన్నారు. నగరంలో పివి ఎక్స్ప్రెస్ హైవే తర్వాత అతిపెద్ద ఫ్లైఓవర్ గా పేరున్న ఫ్లై ఓవర్ ఉప్పల్ ఫ్లైఓవర్ అన్నారు. వచ్చే దసరా నాటికి ఫ్లైఓవర్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని అన్నారు.

## ఆరోగ్య ఉప కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



**జమ్మికుంట, జులై 16( మన వార్త ప్రతినిధి):**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ,పి ఓ ఎం సి హెచ్ డాక్టర్ సన జవేరియా తో కలిసి జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో కొత్తగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. అలాగే జమ్మికుంట పట్టణంలో గల ఆరోగ్య ఉపకేంద్రం ఆరోగ్య ఉప కేంద్రం కొత్తపల్లి ఆరోగ్య ఉప కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసి, సిబ్బంది హాజరు రిజిస్టర్ ను రికార్డులను పరిశీలించారు.ఎన్ సి డి క్లినిక్స్ ను పగడ్బందీగా నిర్వహించాలని,అందులో ఎన్ సి డి పరీక్షలు హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్ ,ఓరల్ క్యాన్సర్ సర్వైకల్ క్యాన్సర్ వంటి పరీక్షలు నిర్వహించాలని,లెప్రసి సర్వేను ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామంలో విధిగా నిర్వహించి ప్రాథమిక దశలో గుర్తించాలని,టీబి వ్యాధి నిర్ధారణ కొరకు క్యాంపులు నిర్వహించి శాంపిల్స్ సేకరించాలని,ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రతి మంగళవారం, శుక్ర వారం తప్పనిసరిగా నిర్వహించాలని అందులో మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని మహిళలందరూ పాల్గొనేలా చూడాలని,జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శుక్రవారం సభ లో మహిళలందరూ పాల్గొనేలా ప్రోత్సహించాలని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని,వర్షాకాలంలో వచ్చే వ్యాధుల మీద తీసుకోవాల్సిన జాగ్రత్తలు మీద డ్రైడే మీద ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.సిబ్బంది సమయపాలన పాటించాలని, విధులలో అలసత్వం వహిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి ఓ ఎం సి హెచ్ డాక్టర్ సనా జవేరియా, డిపిఓ స్వామి,డాక్టర్ చందన, డాక్టర్ మహోన్నత పటేల్, డాక్టర్ ఫరహానుఉద్దీన్,డాక్టర్ సంధ్య,హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందజేత..



**జమ్మికుంట, జులై 16( మన వార్త ప్రతినిధి):**

పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను పట్టణ సీఐ రామకృష్ణ బాధితునికి అందజేశారు. ఆబాది జమ్మికుటకు చెందిన చికుల రంజిత్ గత సంవత్సరం మార్చి నెలలో తన సెల్ ఫోన్ పొగట్టుకొని పోలీస్ స్టేషన్ ను సంప్రదించాడు. ఐ ఎం ఈ నంబర్ ద్వారా సీ ఈ ఐ ఆర్ పోర్టల్ తో సెల్ ఫోన్ ను పట్టుకొని బాధితునికి అందించారు.మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నప్పుడు వెంటనే సీ ఈ ఐ ఆర్ పోర్టల్ లో అప్లోడ్ చేపించికోవాలని సూచించారు.